Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 59 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 26-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

# హరహర మహాదేవ... శంభో శంకర..!!





కైలాసపర్వత శిఖరముపై పార్వతీపరమేశ్వరులు సుఖాసీనులై ఉండగా పార్వతి శివునితో అన్ని వ్రతములలోను ఉత్తమమగు వ్రతమును భక్తి ముక్తి ప్రదాయకమైన దానిని తెలుపమని కోరెను. అప్పుడు శివుడు శివరాత్రి వ్రతమనుదాని విశేషాలను తెలియజేస్తాడు. దీనిని మాఘబహుళచతుర్దశి నాడు ఆచరించవలెనని, తెలిసికాని, తెలియకగాని ఒక్కమారు చేసినను యముని నుండి తప్పించుకొని ముక్తి పొందుదురని దాని దృష్టాంతముగా ఈ క్రింది కథను వినిపించెను.మహా శివరాత్రి ఏటా వచ్చే పవిత్రమైన రోజు. ఇది శివ భక్తులకు ఎంతో ప్రాముఖ్యమైన పర్వదినం. అయితే ఈ సంవత్సరం వచ్చే మహా శివరాత్రి చాలా ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఈ అరుదైన సందర్భాన్ని మరింత ప్రత్యేకత కలిగించేది గ్రహాల ప్రత్యేక సమయ క్రమం.శివరాత్రి రోజున సూర్యుడు, బుధుడు, శని గ్రహాలు కుంభ రాశిలో ఉంటాయి. ఈ మూడు గ్రహాలు చాలా శక్తివంతమైనవి. ఇవి ఒకే రాశిలో ఉండడం చాలా అరుదుగా జరుగుతుంది. ఈ అరుదైన గ్రహ కలయిక ఈ మహా శివరాత్రిని ప్రత్యేకంగా మార్చుతుంది. సూర్యుడు, బుధుడు, శని ఇలా కలిసిన సందర్భం 1965లో జరిగింది. ఇప్పుడు ఫిబ్రవరి 26న జరగబోయే మహా శివరాత్రి రోజున కూడా ఇదే తరహా గ్రహస్థితి ఉంటుంది. ఈ సందర్భంలో శివుడిని పూజించడం వల్ల భక్తులకు ప్రత్యేకమైన ఫలాలు కలుగుతాయని పండితులు చెబుతున్నారు.శివపురాణం ప్రకారం, ఒక రోజు పార్వతీదేవి శివయ్యతో మాట్లాడుతూ.. మీ భక్తులకు ఏ వ్రతాన్ని అసచారిస్తే మీరు తృప్తి చెంది.. మోక్షాన్ని అందిస్తారని అడిగింది. అప్పుడు శివుడు ఇలా అన్నాడు, దేవీ నన్ను ప్రసన్నం చేసుకోవడానికి చాలా మంది ఉపవాసాలు మరియు పూజలు చేస్తారు. అయితే వేదాలు తెలిసిన వ్యక్తులు భక్తులు ఉపవాసం శ్రేష్టమైనది అని భావిస్తారు. ఉపవాస దీక్ష సమయంలో పది నియమాలున్నాయి.

3



## ఆ గ్రహ శకలంతో మనకు ముప్పులేదట!

**న్యూయార్క్ :** అంతరిక్షంలో సూర్యుడి చుట్టూ వేగంగా పరిభ్రమిస్తున్న ఒక గ్రహ శకలం 2032లో భూమిని ఢీకొనే అవకాశం ఉందని అంతరిక్ష పరిశోధన సంస్థ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) ఇటీవల హెచ్చరించిన విషయం విదితమే. నిరుడు డిసెంబర్27న ఈ గ్రహ శకలాన్ని చిలీ పరిశోధకులు గుర్తించారు. సూర్యుడి చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్షలో పరిభ్రమిస్తున్న ఈ గ్రహ శకలం వేగంగా భూమి వైపు దూసుకువస్తోందని వారు తెలిపారు. ఈ నెల 18న నాసా జరిపిన పరిశీలనలో 2024 వైఆర్ 4 గ్రహ శకలం భూమిని ఢీకొనేందుకు 3.1 శాతం అవకాశం ఉందని తేలింది.దీనితో ఈ గ్రహ శకలాన్ని లెవెల్3 శకలంగా నాసా ప్రకటించింది. అయితే, ఈ గ్రహ శకలంతో ఎటువంటి ముప్పూ లేదని ఐరోపా అంతరిక్ష సంస్థ (ఇఎస్ఎ) నిర్ధారించింది. ఈ నెల 19న జరిపిన పరిశోధనలో ముప్పు శాతం 1.5గా తేలిందని, సోమవారం(24న) జరిపిన పరిశోధనలో ముప్పు శాతం 0.002కు తగ్గిందని నాసా కూడా వెల్లడించింది. దీనితో ఈ గ్రహ శకలంతో భూమికి ముప్పు లేదని తేల్చిహెచ్చరికలను నాసా ఉపసంహరించుకుంది. అయితే, ఈ గ్రహ శకలంపై నిఘా కొనసాగిస్తామని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు. దీని పరిమాణం, లోపలి మూలకాల వివరాల గురించి పరిశోధన జరుపుతామని వారు చెప్పారు. జేమ్స్ వెబ్ స్పేస్

మిగతా 2లో

## ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని కలవనున్న ముఖ్యమంత్రి!

**హైదరాబాద్:** తన ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలను కూడా రేవంత్ రెడ్డి కలిసే అవకాశముంది. మంత్రివర్గ విస్తరణతో పాటు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించే అవకాశముంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళుతున్నారు. ఫిబ్రవరి 26న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ సమావేశం కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులతో పాటు బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధాని మోదీతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రెండో విడత మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు అనుమతులతో పాటు రీజనల్ రింగ్ రోడ్ అంశంపై ప్రధానితో చర్చించనున్నారు. త్వరలోనే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై అసెంబ్లీలో చట్టం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీలో చట్టం చేసి దీన్ని కేంద్రానికి పంపిస్తామని.. దీన్ని కేంద్రం ఆమోదించేలా ఒత్తిడి తీసుకొస్తామని మంత్రులు తెలిపారు. అసెంబ్లీలో ఈ అంశంపై

మిగతా 2లో



## ఆఖరి 'అమృత స్నానానికి' త్రివేణి సంగమం సిద్ధం



2లో

## పవన్ కళ్యాణ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా... ఎందుకంటే...

- సీఎం చంద్రబాబు

- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం
- పవన్ పంచాయతీరాజ్ శాఖను బ్రహ్మాండంగా నడిపిస్తున్నారన్న సీఎం
- రోడ్ల విషయంలోనే కాస్త అసంతృప్తి ఉందని వెల్లడి



2

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి: కేటీఆర్ డిమాండ్

- బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్
- సహాయక చర్యలను వేగవంతం చేయాలన్న కేటీఆర్
- మంత్రులు రాజకీయాలు మాట్లాడుతున్నారంటూ హరీశ్ రావు ఆగ్రహం



2

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారు. ... పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ మీ

సత్యమేవ జయతే

మేనేజింగ్ డైరెక్టర్ జే.భాస్కర్



# ఆఖరి 'అమృత స్నానానికి' త్రివేణి సంగమం సిద్ధం

**లక్నో :** ఈ విశ్వంలో అతిపెద్ద మతపరమైన ఉత్సవం మహా కుంభమేళా పరిసమాప్తి దశకు చేరుకుంటున్న తరుణంలో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో కడపటి 'అమృత స్నానం' కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా త్రివేణి సంగమంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానం ఆచరించగలరని ఆశిస్తున్నారు. భక్తుల సమూహాలు ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే త్రివేణి సంగమానికి దారి తీసే మార్గాలపై జన సందోహాన్ని చూడవచ్చు. కుంభమేళా ప్రాంతంలో విస్తృత స్థాయిలో భద్రత ఏర్పాట్లు చేశారు. ఆ ప్రాంతాన్ని వాహన నిషిద్ధ మండలంగా ప్రకటించారు. అత్యవసర సరకులు రవాణా చేసే వాహనాలను, అంబులెన్స్‌లను మాత్రమే ప్రవేశించనిస్తున్నారు. రాష్ట్రం వెలుపలి నుంచి భక్తులతో వచ్చే వాహనాలను పట్టణం లోనికి రానివ్వడం లేదని, వాటిని నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి ఉంచుతున్నారని అధికార వర్గాలు వెల్లడించాయి.

పట్టణంలో గత కొన్ని రోజుల్లో భారీ స్థాయిలో ట్రాఫిక్ జామ్‌లు చోటు చేసుకున్నాయి. పెరుగుతున్న జన సందోహాన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే స్టేషన్లలో సామగ్రి గ్రహణ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే మార్గంలో ముఖ్యమైన కూడలి అయిన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్ (పూర్వపు మొఘల్ సరాయి)లో కూడా అటువంటి ప్రాంతాలు ఏర్పాటు చేశారు. కాగా, స్నానం కోసం త్రివేణి సంగమానికి బదులు ఘాట్‌లను కూడా ఉపయోగించుకోవలసిందిగా భక్తులకు అధికారులు విజ్ఞప్తి చేశారు.

'తమకు సమీపంలోని ఘాట్‌లలో స్నానం చేసేలా భక్తులను ప్రోత్సహిస్తున్నాం, త్రివేణి సంగమానికి వెళ్లాలని పట్టుబట్టవద్దని వారిని కోరుతున్నాం' అని అధికారి ఒకరు తెలియజేశారు.

బుధవారం ఆఖరి అమృత స్నానం సందర్భంగా ఏర్పాట్ల పర్యవేక్షణకు సీనియర్ అధికారులను మేళా ప్రాంతంలో నియోగించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక సమావేశంలో అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ జామ్‌లు ఏవీ ఏర్పడకుండా, భక్తులకు మేళా ప్రాంతాన్ని చేరుకోవడంలో ఎటువంటి ఇబ్బందులూ ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధిక సంఖ్యలో భక్తులు అయోధ్య, వారణాసి కూడా సందర్శిస్తున్నారు. మహా శివరాత్రి రోజు రికార్డు సంఖ్యలో భక్తులు ఆ రెండు పట్టణాలకు చేరుకోవచ్చు కనుక అధికారులను అలర్ట్ చేశారు. వారణాసిలో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయంలో 'విఐపి దర్శనాన్ని' అధికారులు రద్దు చేశారు. లక్షలాది మంది భక్తులు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రార్థనలు, అభిషేకాలు చేయవచ్చునని భావిస్తున్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ సమావేశాల్లో రభస..

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు మంగళవారం రణరంగాన్ని తలపించాయి. లిక్కర్ కుంభకోణానికి సంబంధించి కాగ్ నివేదికపై అధికార బీజేపీ, ప్రతిపక్ష ఆప్ నేతల మధ్య నిరసనలు హోరెత్తాయి. చివరకు ప్రతిపక్ష ఆప్ నేత ఆతిషీతోపాటు 12 మంది ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. గత ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంపై కాగ్ నివేదిక అంశం ఎన్నికల ముందు పెనుదుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ నివేదికను తాజాగా బీజేపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. 202122 లో తీసుకొచ్చిన మద్యం విధానం కారణంగా ఢిల్లీ ప్రభుత్వానికి రూ. 2000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు కాగ్ తేల్చింది. నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం వంటివి చోటు చేసుకున్నాయని కాగ్ దర్యాప్తులో తేల్చింది.కొత్త మద్యం విధానం కారణంగా అప్పటి ప్రభుత్వం రూ. 941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని నివేదికలో పేర్కొంది. ఇకలైసెన్సు ఫీజుల కింద మరో రూ. 890.15 కోట్ల నష్టపోయినట్టు తెలిపింది. లైసెన్సుదారులకు మినహాయింపులు రూపంలో మరో రూ.144 కోట్లు కోల్పోయినట్టు వెల్లడించింది. మరోవైపు మంగళవారం శాసనసభాకార్యకలాపాల నుంచి ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. సిఎం కార్యాలయం నుంచి బీఆర్ అంబేద్కర్, భగత్‌సింగ్ ఫోటోలు తొలగించారంటూ ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.ఈ ఉదయం సభ ప్రారంభం కాగానే లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతుండగా, ఆప్ నేతలు నిరసనలు చేపట్టారు. దీంతో స్పీకర్ విజేందర్ గుప్తా వారిని సభ నుంచి సస్పెండ్ చేశారు. మాజీ సిఎం , ప్రతిపక్ష నేత ఆతిశీ సహా 12 మంది విపక్ష ఎమ్మెల్యేలను ఒకరోజంతా అసెంబ్లీకి రాకుండా సస్పెండ్ చేస్తున్నట్టు సభాపతి వెల్లడించారు. మద్యం కుంభకోణంపై కాగ్ ఇచ్చిన నివేదికపై ప్రజల దృష్టిని మరల్చేందుకు ఆ పార్టీ నిరసనలకు పాల్పడుతోందని అధికార పార్టీ ఆరోపించింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో మహాత్మా గాంధీ , అంబేద్కర్, భగత్‌సింగ్ రాష్ట్రపతి ప్రధాన మంత్రుల చిత్రపటాలు ఉన్నాయని పేర్కొంటూ ఇప్పటికే ఓ ఫోటోను విడుదల చేసింది.

## ఎస్‌ఎల్‌బీసీ దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగం:

# సహాయక చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్న మంత్రి
- ప్రభుత్వం పరంగా చేయాల్సినదంతా చేస్తున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై రాజకీయాలు చేయలేదన్న మంత్రి

**హైదరాబాద్:** దేశంలోనే ఎస్‌ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగంలో చిక్కుకుపోయిన వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని ఆయన అన్నారు. ఎస్‌ఎల్‌బీసీ వద్ద జరుగుతున్న సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పరంగా చేయాల్సిందంతా చేస్తున్నామని అన్నారు.ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రేపు మరికొందరు నిపుణులు రానున్నారని తెలిపారు. ఎన్జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు వస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ, నేవీ, జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ సంస్థలకు చెందిన నిపుణులు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు.ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, ఎల్ అండ్ టీ, నవయుగ తదితర సంస్థల నిపుణులు కూడా పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ సంస్థలకు చెందిన నిపుణులు అరవింద్ కుమార్ నేతృత్వంలో పనిచేస్తున్నారని వెల్లడించారు. సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకోసారి ఫోన్ చేసి, వివరాలు తెలుసుకుంటున్నారని తెలిపారు.

**బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై మేం రాజకీయాలు చేయలేదు...** ఎస్‌ఎల్‌బీసీ సహాయక చర్యలపై వస్తోన్న విమర్శలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. సీనియర్ మంత్రులం ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. సహాయక చర్యలపై విమర్శలు సరికాదని అన్నారు. తమను విమర్శించే వారు వారి హయాంలో ఏం జరిగిందో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో పేలుడు జరిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. కాళేశ్వరం సొరంగ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై తాము రాజకీయాలు చేయలేదని అన్నారు.

# ఎండలు మండుతున్నాయి.. మీటర్లు తిరుగుతున్నాయి

## - పెరుగుతున్న ఉష్ణోగ్రతలు.. రికార్డ్ స్థాయిలో విద్యుత్ డిమాండ్




**హైదరాబాద్:** ఎండలు మండిపోతున్నాయి. గ్రేటర్‌లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటిపోతున్నాయి. ఈ ఉష్ణోగ్రతలకు ఉక్కపోత తోడవడంతో కరెంట్ మీటర్లు గిరగిర తిరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. ఫిబ్రవరి మొదటి రెండువారాలు సగటున డిమాండ్ 60 మిలియన్ యూనిట్లు నమోదు కాగా, తాజాగా 73 మిలియన్ యూనిట్లకు చేరింది.

**ఫిబ్రవరిలోనే ఏప్రిల్ డిమాండ్..**
సాధారణంగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కానీ గతంలో ఏప్రిల్‌లో నమోదైన గరిష్ఠ డిమాండ్ 3435 మెగావాట్లు దాటి ప్రస్తుతం ఈ ఫిబ్రవరిలో 3455 మెగావాట్ల డిమాండ్ నమోదవుతోంది. ఈ నేపథ్యంలో మార్చి, ఏప్రిల్‌ల్లో ఏ మేరకు డిమాండ్ నమోదవుతుందోనన్న ఆందోళనలో సిబ్బంది ఉన్నారు. మే మొదటి వారానికి రోజుకు సగటున 100 ఎంయూలు దాటే అవకాశం ఉన్నట్లుగా డిస్కం అంచనా వేస్తోంది. విద్యుత్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో టీజీఎస్పీడీసీఎల్ ఇంజినీర్లలో ఆందోళన మొదలైంది. వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం డిస్కం ముందస్తు లైన్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టింది.

**లైన్ క్లియరెన్స్ ఆపేనా..**
సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు , డీటీఆర్‌లలో ఆయిల్ లీకేజీల నియంత్రణ, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, లూజులైన్లను సరిచేయడం, దెబ్బతిన్న ఇన్సులేటర్లను మార్చడం, ఎర్తింగ్ సిస్టం పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టారు. జనవరి చివర, ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తి చేయాల్సిన లైన్ క్లియరెన్స్ పనులు ఇంకా గ్రేటర్ వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. మార్చి మొదటివారంలో ఇంటర్, టెన్త్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఈ పనులు నిలిపివేస్తారా.. లేక సమ్మర్ మొత్తం చేస్తారా అంటూ స్థానికుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందికి వ్యంగ్యంగా ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

**క్షేత్రస్థాయిలో సీఎండీ పర్యటన**
సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను పూర్తిచేయడంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇంజినీర్లతో పాటు క్షేత్రస్థాయిలో సీఎండీ ముషారఫ్ ఫరూఖీ పర్యటిస్తున్నారు. ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తూ ఫైల్స్ క్లియరెన్స్ లేని చోట సీరియస్ అవుతున్నారు. పనులు పూర్తికాని చోట వెంటనే పూర్తి చేయాలని చెబుతున్నారు. అయితే శివారు ప్రాంతాల్లో కనెక్షన్లు పెరగడం, డిమాండ్ పెరుగుతుండడంతో లోడ్ అధికమవుతోంది.

## దోమలు తీవ్రమైన ఇబ్బందిని కలగజేస్తున్నాయా..?

# ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి..!

ఏ సీజన్‌లో అయినా సరే దోమల బెడద తప్పడం లేదు. ఎన్ని రకాల మార్గాల్లో ప్రయత్నించినా ఏరోజు కారోజు మన ఇళ్లలో స్వైర విహారం చేసే దోమల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇంటి చుట్టు పక్కల నీరు నిలిచి ఉన్నా, కుంటలు, చెరువులు, మురికి కాలువలు, నాలాల వంటివి ఉన్నా దోమల బెడద మరింత ఎక్కువగా ఉంటోంది. దీంతో దోమల నుంచి తప్పించుకునేందుకు చాలా మంది రకరకాల మార్గాలను అనుసరిస్తుంటారు. అయితే పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. మస్కిటో రీపెల్లంట్లను వాడడం అంత మంచిది కాదన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలు దోమలను తరమడంలో అద్భుతంగా పనిచేస్తాయి.



**కర్పూరం, ఆయిల్స్..**
ఒక పాత్రలో కాస్త నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేయాలి. అనంతరం ఆ పాత్రను దోమలు వచ్చే చోట ఉంచాలి. కిటికీలు లేదా ద్వారం వద్ద, గది మూలల్లో ఉంచాలి. లేదా కర్పూరాన్ని ఇంట్లో వెలిగించవచ్చు. దీంతో కర్పూరం వాసనకు దోమలు రావు. దోమలను రాకుండా చేయడంలో కర్పూరం అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్‌ను వాడినా కూడా దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు. ముఖ్యంగా సిట్రొనెల్లా, యూకలిప్టస్, లావెండర్, టీ ట్రీ ఆయిల్ వంటి ఆయిల్స్‌లో మస్కిటో రీపెల్లింగ్ గుణాలు ఉంటాయి. కొన్ని చుక్కల ఆయిల్ ఏదైనా తీసుకుని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసి రూమ్‌లో స్ప్రే చేయాలి. దీంతో దోమల బెడద తగ్గుతుంది.

**వెల్లుల్లి, యాపిల్ సైడర్ వెనిగర్..**
దోమలను తరమడంలో వెల్లుల్లి కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. కొన్ని వెల్లుల్లి రెబ్బలను తీసుకుని కాస్త నలిపి నీటిలో వేసి బాగా కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి దోమలు వచ్చే చోట స్ప్రే చేస్తుండాలి. ఇలా చేస్తుంటే దోమలు ఇంట్లోకి రావు. అలాగే యాపిల్ సైడర్ వెనిగర్ కూడా దోమలను తరిమేయగలదు. నీటిని, యాపిల్ సైడర్ వెనిగర్‌ను సమ భాగాల్లో తీసుకుని కలిపి మిశ్రమంగా చేయాలి. దీన్ని బాటిల్‌లో పోసి దోమలు ఉండే చోట స్ప్రే చేస్తుండాలి. దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు. సాధారణంగా చాలా మంది ప్రస్తుతం తెలుపు రంగు కాంతిని ఇచ్చే లైట్లను ఉపయోగిస్తున్నారు. అయితే బయటి వైపు మాత్రం పసుపు రంగు కాంతిని ఇచ్చే లైట్లను వాడాలి. వీటి వల్ల దోమలు ఇంట్లోకి అంతగా రావు.

**పుదీనా, వేప..**
దోమలను తరిమేయడంలో పుదీనా కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మీ ఇంట్లో కుండీల్లో పుదీనా మొక్కలను పెంచితే దోమలు రాకుండా అడ్డుకోవచ్చు. లేదా పుదీనా ఆకుల రసాన్ని నీటిలో కలిపి బాటిల్‌లో పోసి స్ప్రే చేస్తుండాలి. పుదీనా ఆకులను నలిపి మెత్తగా చేసి ఆ మిశ్రమాన్ని శరీరానికి రాసుకోవచ్చు. ఇలా చేస్తున్నా కూడా దోమలను అరికట్టవచ్చు. వేపాకులు కూడా దోమలను సమర్థవంతంగా బయటకు పంపుతాయి. వేపాకులను నిప్పులపై వేసి ఇంట్లో పొగపెడితే దోమలు పారిపోతాయి. వేపాకుల రసాన్ని నీటిలో కలిపి బాటిల్‌లో పోసి స్ప్రే చేస్తుండవచ్చు. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటించడం వల్ల దోమల నుంచి రక్షణ పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ఆ గ్రహ శకలంతో మనకు ముప్పులేదట!

టెలిస్కోప్‌తో ఈ గ్రహ శకలాన్ని మార్చి, మే నెలల్లో పరిశీలించనున్నట్లు వారు తెలియజేశారు. 2024 వైఆర్ 4 వ్యాసం సుమారు 50 మీటర్లు ఉండవచ్చునని నాసా శాస్త్రవేత్తలు అంచనా వేశారు. కాగా, సూర్యుని చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్షలో పరిభ్రమిస్తుండడం వల్ల ఈ గ్రహ శకలం కొన్ని రోజుల పాటు కనిపించదని, 2028 జూన్‌లో మళ్లీ కనిపిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని కలవనున్న ముఖ్యమంత్రి!

చట్టం చేయడానికి ముందే ఈ అంశాన్ని ప్రధాని మోదీకి వివరించాలని భావిస్తున్నారు సీఎం రేవంత్. ఇదే విషయాన్ని బుధవారం (ఫిబ్రవరి 26) జరగబోయే భేటీలో ప్రధాని మోదీకి వివరించనున్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసి పంపిస్తామని.. బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం సహకరించాలని ప్రధానిని సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థించనున్నారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టి ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేయనున్నారు. తన ఢిల్లీ పర్యటనలో ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం సీఎం రేవంత్ కలవనున్నారని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలను కూడా రేవంత్ రెడ్డి కలిసే అవకాశముంది. మంత్రివర్గ విస్తరణతో పాటు, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చించే అవకాశముంది.

# పవన్ కల్యాణ్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.. ఎందుకంటే..: సీఎం చంద్రబాబు

**అమరావతి :** అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఏపీలో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కు కేటాయించామని, పరిశుభ్రంగా ఉండే ప్రతి నియోజకవర్గానికి అవార్డులు ఇస్తామని అన్నారు. "ఇవాళ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఎందుకంటే... పల్లె పండుగ కింద ఒకే రోజున రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో జనరల్ బాడీ మీటింగ్ లు పెట్టి... అన్ని వర్క్ లకు నిధులు ఒక్కరోజులో మంజూరు చేసిన ఘనత భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కింది. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఉన్నా... అవి అప్పుడప్పుడు చేసేవాళ్లు. కానీ పవన్ బ్రహ్మాండంగా నాయకత్వం వహించి ముందుకు తీసుకెళుతున్నారు. అది అందరికీ స్ఫూర్తిదాయకం. గతంలో ఫైనాన్స్ కమిషన్ డబ్బులన్నీ డైవర్ట్ చేశారు. ఆ డబ్బులు తిరిగి చెల్లించి.... సెకండ్ ఇన్ స్టాల్ మెంట్ తీసుకువచ్చిన ఘనత పవన్ కే చెల్లింది. ఇప్పుడు పంచాయతీ శాఖను బలోపేతం చేసే బాధ్యతను తీసుకున్నారు. అన్నీ బాగానే చేస్తున్నారు కానీ... ఇంకా రోడ్ల విషయంలోనే కొంచెం అసంతృప్తి ఉంది. ఏ విధంగా చేయాలో ఆలోచిస్తున్నట్టుంది. ఫర్వాలేదు... సంకల్పం ఉంటే మార్గాలుంటాయి... మనం కలసికట్టుగా కృషి చేద్దాం" అంటూ చంద్రబాబు వివరించారు.

# ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి : కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్:** ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేస్తూనే, ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరుసగా పలు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇంతకుముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఈ ప్రమాదాలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదంపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఇతర సస్థల సహాయంతో సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావాలని పేర్కొన్నారు.

**మంత్రులు రాజకీయాలు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు**
ఎస్‌ఎల్‌బీసీలో చిక్కుకున్న 8 మంది సురక్షితంగా తిరిగి రావాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆకాంక్షించారు. సహాయక చర్యలకు వెళ్లిన మంత్రులు రాజకీయాలు మాట్లాడటం విడ్డూరమని అన్నారు. సహాయక చర్యలకు ఇబ్బందులు రాకూడదనే తాము ప్రమాదస్థలికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఘటనలో వచ్చిన ఎన్డీఎస్ఏ ఇప్పుడు ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగితే ఎందుకు రావడం లేదని నిలదీశారు.

# శంభో శంకర..

**హరహర శంభో శంకర అంటూ.. ఆ శివుడిని మనసారా కొలిచేందుకు భక్తులు సిద్ధమయ్యారు. బుధవారం శివరాత్రిని పురస్కరించుకొని నగరవ్యాప్తంగా శివాలయాలు ముస్తాబయ్యాయి. మరోవైపు కీసరగుట్ట, ఏడుపాయల, బీరంగూడ జాతరలకు సిటీ నుంచి బస్సులు అందుబాటులో ఉన్నాయి. కీసరగుట్టకు 285 , ఏడుపాయలకు 125, బీరంగూడకు 30 బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ వెల్లడించింది. మరింత సమాచారం కోసం 9959226160, 9959226154 నంబర్లను సంప్రదించాలని సూచించింది**



# హరహర మహాదేవ...శంభో శంకర



ఒకనాడు ఒకప్పుడు ఒక పర్వతప్రాంతమున హింసావృత్తిగల వ్యాధుడొకడు వుండెను. అతడు ప్రతి ఉదయం అడవికి వేటకు వెళ్ళి సాయంత్రం ఏదేని మృగమును చంపి తెచ్చుచు కుటుంబాన్ని పోషించేవాడు. కానీ ఒకనాటి ఉదయమున బయలుదేవి అడవియంతా తిరిగినా ఒక్క మృగము కూడా దొరకలేదు. చీకటిపడుతున్నా ఉత్తచేతులతో ఇంటికి వెళ్ళడానికి మనస్కరించక వెనుతిరిగెను. దారిలో అతనికొక తటాకము కనిపించెను. ఏవైనా మృగాలు నీరు త్రాగుట కోసం అచ్చుటికి తప్పకుండా వస్తాయని వేచియుండి వాటిని చంపవచ్చునని ఆలోచించి దగ్గరనున్న ఒక చెట్టెక్కి తన చూపులకు అడ్డముగా నున్న ఆకులను, కాయలను విరిచి క్రింద పడవేయసాగెను. చలికి "శివ శివ" యని వణుకుచూ విల్లు ఎక్కిపెట్టి మృగాల కోసం వేచియుండెను.

మొదటిజామున ఒక పెంటిలేడి నీరు త్రాగుటకు అక్కడికి వచ్చెను. వ్యాధుడు దానిపై బాణము విడువబోగా లేడి భయపడక "వ్యాధుడా! నన్ను చంపకుము" అని మనుష్యవాక్కులతో ప్రార్థించెను. వ్యాధుడు ఆశ్చర్యపడి మనుష్యులవలె మాట్లాడు నీ సంగతి తెలుపుమని కోరెను. దానికి జింక "నేను పూర్వజన్మమున రంభయను అప్సరసను. హిరణ్యాక్షుడను రాక్షసరాజును ప్రేమించి శివుని పూజించుట మరచితిని. దానికి రుద్రుడు కోపించి కామాతురయైన నీవు, నీ ప్రియుడును జింకలుగా పన్నెండేళ్లు గడిపి ఒక వ్యాధుడు బాణముతో చంపనుండగా శాపవిముక్తులౌదురని సెలవిచ్చెను. నేను గర్భిణిని, అవధ్యను కనుక నన్ను వదలుము. మరొక పెంటిజింక ఇచటికి వచ్చును. అది బాగుగా బలిసినది, కావున దానిని చంపుము. లేనిచో నేను వసతికి వెళ్ళి ప్రసవించి శిశువును బంధువుల కప్పగించి తిరిగివస్తాను" అని అతన్ని వొప్పించి వెళ్ళెను.

రెండవజాము గడిచెను. మరొక పెంటిజింక కనిపించెను. వ్యాధుడు సంతోషించి విల్లెక్కుపెట్టి బాణము విడువబోగా అదిచూచిన జింక భయపడి మానవవాక్కులతో "ఓ వ్యాధుడా, నేను విరహముతో కృశించియున్నాను. నాలో మేదోమాంసములు లేవు. నేను మరణించినా నీ కుటుంబానికి సరిపోను. ఇక్కడికి అత్యంత స్థూలమైన మగజింక యొకటి రాగలదు. దానిని చంపుము, కానిచో నేనే తిరిగివత్తును" అనెను. వ్యాధుడు దానిని కూడా విడిచిపెట్టెను. మూడవజాము వచ్చెను. వ్యాధుడు ఆకలితో జింక కోసం వేచియుండెను. అంతలో ఒక మగజింక అక్కడికి వచ్చెను. వింటితో బాణము విడువబోగా ఆ మృగము వ్యాధుని చూచి మొదటి రెండు పెంటి జింకలు తన ప్రియురాలుల్ని తానే చంపెనా అని ప్రశ్నించెను. అందుకు వ్యాధుడు ఆశ్చర్యపడి రెండు పెంటిజింకలు మరలివచ్చుటకు ప్రతిజ్ఞచేసి వెళ్ళినవి, నిన్ను నాకు ఆహారముగా పంపుతాయని చెప్పాయని అన్నాడు. ఆ మాట విని "నేను ఉదయాన్నే మీ ఇంటికి వచ్చెదను నా భార్య ఋతుమతి. ఆమెతో గడిపి బంధుమిత్రుల అనుజ్ఞపొంది మరలివత్తును అని ప్రమాణములు చేసి వెళ్ళెను. ఇట్లు నాలుగు జాములు గడిచి సూర్యోదయ సమయంలో వ్యాధుడు జింకల కొరకు ఎదురుచూచుచుండెను.

కొంతసేపటికి ఆ నాలుగు జింకలును వచ్చి నన్ను మొదట చంపుము, నన్నే మొదట చంపుమని అనుచు వ్యాధుని ఎదుట మోకరిల్లెను. అతడు మృగముల సత్యనిష్టకు ఆశ్చర్యపడెను. వానిని చంపుటకు అతని మనసు ఒప్పలేదు. తన హింసావృత్తిపై జుగుప్స కలిగెను. "ఓ మృగములారా ! మీ నివాసములకు వెళ్ళుము. నాకు మాంసము అక్కరలేదు. మృగములను బెదరించుట, బంధించుట, చంపుట పాపము. కుటుంబము కొరకు ఇక నేనా పాపము చేయను. ధర్మములకు దయ మూలము. దమయు సత్యఫలము. నీవు నాకు గురువు, ఉపదేష్టవు. కుటుంబ సమేతముగా నీవు వెళ్ళుము. నేనిక సత్యధర్మము నాశ్రయించి అస్త్రములను వదలిపెట్టుదును." అని చెప్పి ధనుర్బాణములను పారవేసి మృగములకు ప్రదక్షిణ మాచరించి నమస్కరించెను. అంతలో ఆకాశమున దేవదుందుభులు మ్రోగెను. పుష్పవృష్టి కురిసెను. దేవదూతలు మనోహరమగు విమానమును తెచ్చి యిట్లనిరి : ఓ మహానుభావా. శివరాత్రి ప్రభావమున నీ పాతకము క్షీణించింది. ఉపవాసము, జాగరమును జరిపితివి, తెలియకయే యామ, యామమునను పూజించితివి, నీవెక్కినది బిల్వవృక్షము. దానిక్రింద స్వయంభూలింగమొకటి గుబురులో మరుగుపడి యున్నది. నీవు తెలియకయే బిల్వపత్రముల త్రుంచివేసి శివలింగాన్ని పూజించితివి. సశరీరముగా స్వర్గమునకు వెళుము. మృగరాజా! నీవు సకుటుంబముగా నక్షత్రపదము పొందుము."

ఈ కథ వినిపించిన పిదప పరమేశ్వరుడు పార్వతితో నిట్లనెను: దేవీ! ఆ మృగకుటుంబమే ఆకాశమున కనిపించు మృగశిర నక్షత్రము. మూడు నక్షత్రములలో ముందున్న రెండూ జింకపిల్లలు, వెనుకనున్న మూడవది మృగి. ఈ మూడింటిని మృగశీర్ష మందురు. వాని వెనుక నుండు నక్షత్రములలో ఉజ్జ్వలమైనది లుబ్ధక నక్షత్రము.

**శివరాత్రి పూజా విధానాలు**

శ్రీనగర్ లోని మండి పట్టణంలో శివరాత్రి ఉత్సవాలలో అలంకరించిన శివుని విగ్రహం. ఆ తరువాత బ్రహ్మ, విష్ణువు ఆదిగా గల దేవతలు శివుడిని ధూపదీపాలతో అర్చించారు. దీనికి మెచ్చి శివుడు అక్కడి వారితో "మీరీనాడు చేసిన పూజకు సంతసించితిని. ఈ రోజు నుండి నేను అవతరించిన ఈ తిథి శివరాత్రి పర్వదినముగా ప్రసిద్ధి చెందుతుంది. ఈ రోజున ఉపవాసము చేసి భక్తితో నన్ను లింగ రూపముగా, సాకార రూపముగా ఎవరు అర్చిస్తారో వారికి మహాఫలము కలుగుతుంది" అని చెబుతాడు. తాను ఈ విధంగా అగ్నిలింగరూపముగా ఆవిర్భవించిన ప్రదేశము అరుణాచలముగా ప్రసిద్ధిచెంద గలదని చెబుతాడు.

జాగరణము జాగరణము అనగా ప్రకృతిలో నిద్రాణమైయున్న శివశక్తిని, శివపూజా భజన లీలా శ్రవణాదులతో మేల్కొలిపి, తాను శివుడై, సర్వమును శివస్వరూపముగా భావించి, దర్శించుటయే నిజమైన జాగరణము. అప్పుడు శివపూజలో సాయుజ్యము, శివభజనలో సామీప్యము, శివభక్తులతో కూడి, శివ విషయములు ప్రసంగించుటలో సలోక్యము, శివధ్యానములో సారూప్యము సిద్ధించునని ఆదిశంకరాచార్యులు మాట ప్రత్యక్ష సత్యమగును. ఈ నాలుగింటిని శివరాత్రి నాడు ప్రత్యక్షముగా సాధించుటయే శివరాత్రి జాగరణము. జాగరణ దినమున %ఖఖ%పవాసము ఉంటారు.

ఈ జాగరణ సమయంలో తామున్న గృహ ఆవరణలోనో, తమ స్వంత పంటపొలాల్లోనో అక్కడి మట్టితో అక్కడే శివలింగాన్ని తయారుచేస్తూ జాముకొక శివలింగం తయారుచేసి పూజిస్తారు. సుభమ్

**రుద్రాభిషేకం**

వేదాలలోనుండి ప్రత్యేకమైన మంత్రాలను రుద్ర సూక్తంగా పండితులచే పఠించబడుతుంది. దీనిని శివలింగానికి ప్రాతఃకాలంలో పవిత్రస్నానం చేయిస్తారు. దీనినే రుద్రాభిషేకం అంటారు. శివలింగంతో బాటు గండకీ నదిలో మాత్రమే లభించే సాలిగ్రామం కూడా పూజలందుకుంటుంది. దీనిద్వారా మనసులోని మలినాల్ని తొలగించుకోవడమే ఇందులోని పరమార్థం.

**పంచాక్షరి మంత్రం**

పంచాక్షరి మంత్రం శివస్తోత్రాలలో అత్యుత్తమమైనది. ఈ మంత్రంలోని పంచ అనగా అయిదు అక్షరాలు "న" "మ" "శి" "వా" "య" (ఓం నమశ్శివాయ) నిరంతరం భక్తితో ఈనాడు పఠిస్తే శివసాయుజ్యం ప్రాప్తిస్తుంది.

**విద్యుద్దీపపు కాంతుల్లో నటరాజ స్వరూపుడైన పరమశివుడు**

ఒకప్పుడు ప్రళయ కాలం సంప్రాప్తము కాగా మహాత్ములగు బ్రహ్మ, విష్ణువులు ఒకరితో ఒకరు యుద్ధానికి దిగారు. ఆ సమయంలోనే మహాదేవుడు లింగరూపంగా ఆవిర్భవించాడు. దాని వివరాలు ఇలాఉన్నాయి. ఒకప్పుడు బ్రహ్మ అనుకోకుండా వైకుంఠానికి వెళ్ళి, శేష శయ్యపై నిద్రిస్తున్న విష్ణువును చూసి, "నీవెవరవు, నన్ను చూసి గర్వముతో శయ్యపై పడుకున్నావులే, నీ ప్రభువును వచ్చి ఉన్నాను నన్ను చూడు. ఆరాధనీయుడైన గురువు వచ్చినప్పుడు గర్వించిన మూఢుడికి ప్రాయశ్చిత్తం విధించబడుతుంది " అని అంటాడు. ఆ మాటలు విన్న విష్ణువు బ్రహ్మను ఆహ్వానించి, ఆసనం ఇచ్చి, "నీచూపులు ప్రసన్నంగా లేవేమి?" అంటాడు. దానికి సమాధానంగా బ్రహ్మ "నేను కాలముతో సమానమైన వేగం తో వచ్చాను. పితామహుడను. జగత్తును, నిన్ను కూడా రక్షించేవాడను" అంటాడు. అప్పుడు విష్ణువు బ్రహ్మతో "జగత్తు నాలో ఉంది. నీవు చోరుని వలె ఉన్నావు. నీవే నా నాభిలోని పద్మమునుండి జన్మించినావు. కావున నీవు నా పుత్రుడవు. నీవు వ్యర్థముగా మాట్లాడుతున్నావు" అంటాడు.

ఈ విధంగా బ్రహ్మ విష్ణువు ఒకరితోనొకరు సంవాదము లోనికి దిగి, చివరికి యుద్ధసన్నద్ధులౌతారు. బ్రహ్మ హంస వాహనం పైన, విష్ణువు గరుడ వాహనం పైన ఉండి యుద్ధాన్ని ఆరంభిస్తారు. ఈ విధంగా వారివురు యుద్ధం చేస్తూ ఉండగా దేవతలు వారివారి విమానాలు అధిరోహించి వీక్షిస్తుంటారు. బ్రహ్మ, విష్ణువుల మధ్య యుద్ధం అత్యంత ఉత్కంఠతో జరుగుతూ ఉంటే వారు ఒకరి వక్షస్థలం పై మరొకరు అగ్నిహోత్ర సమానమైన బాణాలు సంధించుకొన సాగారు. ఇలా సమరం జరుగుతుండగా, విష్ణువు మాహేశ్వరాస్త్రం, బ్రహ్మ పాశుపతాస్త్రం ఒకరిమీదకు ఒకరు సంధించుకొంటారు. ఆ అస్త్రాలను వారు సంధించిన వెంటనే సమస్త దేవతలకు భీతి కల్గుతుంది. ఏమీ చేయలేక, దేవతలందరు శివునికి నివాసమైన కైలాసానికి బయలు దేరుతారు. ప్రమథగణాలకు నాయకుడైన శివుని నివాసస్థలమైన కైలాసంలో మణులు పొదగబడిన సభా మధ్యలో ఉమాసహితుడై తేజస్సుతో విరాజిల్లుతున్న మహాదేవునికి పరిచారికలు శ్రద్ధతో వింజామరలు వీచుతుంటారు. ఈ విధంగా నున్న ఈశ్వరునికి దేవతలు ఆనందబాష్పాలతో శ్వాస్తంగమ్ ప్రణమిల్లుతారు. అప్పుడు ప్రమథ గణాలచేత శివుడు దేవతలను దగ్గరకు రమ్మని అహ్వానిస్తాడు. అన్ని విషయాలు ఎరిగిన శివుడు దేవతలతో "బ్రహ్మ, విష్ణువుల యుద్ధము నాకు ముందుగానే తెలియును. మీ కలవరము గాంచిన నాకు మరల చెప్పినట్లైనది " అంటాడు. బ్రహ్మ, విష్ణువులకు ప్రభువైన శివుడు సభలో ఉన్న వంద ప్రమథ గణాలను యుద్ధానికి బయలుదేరమని చెప్పి, తాను అనేక వాద్యములతో అలంకారములతో కూడిన వాహనం పై రంగు రంగుల ధ్వజముతో, వింజామరతో, పుష్పవర్షముతో, సంగీతము నాట్యమాడే గుంపులతో, వాద్య సముహంతో, పార్వతీదేవితో బయలుదేరుతాడు. యుద్ధానికి వెళ్ళిన వెంటనే వాద్యాల ఘోషను ఆపి, రహస్యంగా యుద్ధాన్ని తిలకిస్తాడు. మాహేశ్వరాస్త్రం, పాశుపతాస్త్రం విధ్వంసాన్ని సృష్టించబోయే సమయంలో శివుడు అగ్ని స్తంభ రూపంలో ఆవిర్భవించి ఆ రెండు అస్త్రాలను తనలో ఐక్యం చేసుకొంటాడు. బ్రహ్మ, విష్ణువులు ఆశ్చర్య చకితులై ఆ స్తంభం యొక ఆది, అంతం కనుగొనడం కోసం వారివారి వాహనాలతో బయలు దేరుతారు. విష్ణువు అంతము కనుగొనుటకు వరాహరూపుడై, బ్రహ్మ ఆది తెలుసుకొనుటకు హంసరూపుడై బయలుదేరుతారు. ఎంతపోయినను అంతము తెలియకపోవడం వల్ల విష్ణుమూర్తి వెనుకకు తిరిగి బయలుదేరిన భాగానికి వస్తాడు. బ్రహ్మకు పైకి వెళ్ళే సమయంలో మార్గమధ్యంలో కామధేనువు క్రిందకు దిగుతూను, ఒక మొగలి పువ్వు (బ్రహ్మ, విష్ణువు ల సమరాన్ని చూస్తూ పరమేశ్వరుడు నవ్వినప్పుడు ఆయన జటాజూటం నుండి జారినదే ఆ మొగలి పువ్వు) క్రింద పడుతూనూ కనిపించాయి. ఆ రెంటిని చూసి బ్రహ్మ 'నేను ఆది చూశాను అని అసత్యము చెప్పండి. ఆపత్కాలమందు అసత్యము చెప్పడము ధర్మ సమ్మతమే" అని చెప్పి కామధేనువు తోను, మొగలి పువ్వుతోను ఒడంబడిక చేసుకొంటాడు. వాటితో ఒడంబడిక చేసుకొన్న తరువాత బ్రహ్మ తిరిగి స్వస్థానానికి వచ్చి, అక్కడ డస్సి ఉన్న విష్ణువు ని చూసి, తాను ఆదిని చూశానని, దానికి సాక్ష్యం కామధేనువు, మొగలి పువ్వు అని చెబుతాడు. అప్పుడు విష్ణువు ఆ మాటను నమ్మి బ్రహ్మ కి షోడశోపచారా లతో పూజ చేస్తాడు. కాని, శివుడు ఆ రెండింటిని వివరము అడుగగా, బ్రహ్మ స్తంభం ఆదిని చూడడం నిజమేనని మొగలి పువ్వు చెపుతుంది. కామధేనువు మాత్రం నిజమేనని తల ఊపి, నిజం కాదని తోకను అడ్డంగా ఊపింది. జరిగిన మోసాన్ని తెలుసుకున్న శివుడు కోపోద్రిక్తుడైనాడు. మోసము చేసిన బ్రహ్మ ను శిక్షించడంకోసం శివుడు అగ్ని లింగ స్వరూపం నుండి సాకారమైన శివుడి గా ప్రత్యక్షం అవుతాడు. అది చూసిన విష్ణువు, బ్రహ్మ సాకారుడైన శివునకు నమస్కరిస్తారు. శివుడు విష్ణువు సత్యవాక్యానికి సంతసించి ఇకనుండి తనతో సమానమైన పూజా కైంకర్యాలు విష్ణువు అందుకొంటాడని, విష్ణువు కి ప్రత్యేకంగా క్షేత్రాలు ఉంటాయని ఆశీర్వదిస్తాడు.

**బ్రహ్మకు శిక్ష మరియు వరము**

శివ పురాణం, విద్వేశ్వర సంహితలోని ఏడవ ఎనిమిదవ అధ్యాయములలో ఉన్నదీ విషయం.

**ఈశ్వర ఉవాచ**

అరాజ భయమేతద్వైజగత్సర్వం నశిష్యతి! తతస్త్వం జహి దండార్హం వహ లోకధురం శిశో!!

వరందదామి తే తత్ర గృహాణ దుర్లభం పరమ్! వైతానికేషు గృహ్యేషు యజ్ఞేషు చ భవాన్గురుః!!

నిష్ఫలస్త్వదృతే యజః సాంగశ్చ సహ దక్షిణః! ........

శివుడు బ్రహ్మ గర్వము అణచడానికి తన కనుబొమ్మల నుండి భైరవుడిని సృష్టించి పదునైన కత్తి తో ఈ బ్రహ్మ ను శిక్షించుము అని చెబుతాడు. ఆ భైరవుడు వెళ్లి బ్రహ్మ పంచముఖాల లో ఏ ముఖము అయితే అసత్యము చెప్పిందో ఆ ముఖాన్ని పదునైన కత్తి తో నరికి వేస్తాడు. అప్పుడు మహావిష్ణువు శివుడి వద్దకు వెళ్లి, పూర్వము ఈశ్వర చిహ్నం గా బ్రహ్మ కు ఐదు ముఖాలు ఇచ్చి ఉంటివి. ఈ మొదటి దైవము అగు బ్రహ్మ ను ఇప్పుడు క్షమించుము అన్నాడు. ఆ మాటలు విన్న శివుడు శరణు జొచ్చిన బ్రహ్మను (పిల్లవానిని తప్పుడు చేతకై దండించి తప్పు తెలుసుకొన్న తరువాత కారుణ్యమును ప్రకటించిన తండ్రిలా) ఉద్దేశించి గొప్ప వరమును ప్రసాదించెను. బ్రహ్మని క్షమించి, "ఓ బ్రహ్మ నీకు గొప్పనైన దుర్లభమైన వరమును ఇస్తున్నాను, అగ్నిష్టోమము, దర్శ మొదలగు యజములలో నీది గురుస్థానము. ఎవరేని చేసిన యజములలో అన్ని అంగములు ఉన్నా అన్నింటినీ సరిగా నిర్వర్తించినా, యజనిర్వహణముచేసిన బ్రాహ్మణులకు దక్షిణలు ఇచ్చినా, నీవు లేని యజము వ్యర్థము అగును" అని వరమిచ్చెను.

**మొగలి పువ్వుకు శాపము**

ఆతరువాత కేతకీపుష్పము వైపు చూసి, అసత్యము పల్కిన నీతో పూజలు ఉండకుండా ఉండు గాక అని అనగానే దేవతలు కేతకీపుష్పాన్ని దూరంగా ఉంచారు. దీనితో కలతచెందిన కేతకీపుష్పము పరమేశ్వరుడవైన నిన్ను చూసిన తరువాత కూడా అసత్య దోషము ఉండునా అని మహాదేవుడిని స్తుతించింది. దానితో ప్రీతి చెందిన శివుడు అసత్యము చెప్పిన నిన్ను ధరించడం జరగదు, కాని కేతకీ పుష్పాన్ని నా భక్తులు ధరిస్తారు. అదేవిధంగా కేతకీ పుష్పము ఛత్ర రూపములో నాపై ఉంటుంది అని చెబుతాడు.



**కామధేనువుకు శాపము**

అసత్యాన్ని చెప్పిన కామధేనువును కూడా శివుడు శిక్షించదలచాడు. అసత్యమాడినందుకు పూజలు ఉండవని శివుడు కామధేనువుకు శాపమిచ్చాడు. తోకతో నిజం చెప్పాను కనుక క్షమించుమని కామధేనువు శివుని ప్రాధేయపడింది. భోలాశంకరుడు కనుక, కోపమును దిగమ్రింగి, " మొగము తో అసత్యమాడితివి కనుక నీ మొగము పూజనీయము కాదుబీ కాని సత్యమాడిన నీ పృష్ఠ భాగము పునీతమై, పూజలనందుకొనును" అని శివుడు వాక్రుచ్చెను. అప్పటి నుండి గోముఖము పూజార్హము కాని దైనదిబీ గోమూత్రము, గోమయము, గోక్షీరములు పునీతములైనవై, పూజా, పురస్కారములలో వాడబడుచున్నవి.

**శివరాత్రి రోజు ఏం చేయాలి!**

వేల ఏళ్లు గడిచి ఉండవచ్చు, వైదిక కాలం దాటిపోయి ఉండవచ్చు... కానీ భరతజాతికి శైవారాధన మీద ఉన్న మక్కువ తగ్గనేలేదు. ఆ ఈశ్వరుడు ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తాడనో, మృత్యుంజయుడై ఆరోగ్యాన్ని అందిస్తాడనో మాత్రమే కాదు... సృష్టి తత్వాన్ని బోధపరుస్తాడనీ, సంసారం నుంచి విముక్తం చేస్తాడనీ ఆయన చెంతకు చేరతారు. అందుకు ఓ గొప్ప సందర్భమే శివరాత్రి! మన పండుగలన్నీ పగటి పూజలతోనూ, పిండివంటలు ఆరగించడంతోనూ గడుస్తాయి. కానీ శివరాత్రి దీనికి విరుద్ధం. ఉపవాసంతోనూ, జాగరణతోనూ, రాత్రివేళ పూజలతోనూ శివరాత్రిని జరుపుకుంటాము. శివుడు లింగరూపంలో దర్శనమిచ్చిన సందర్భం శివరాత్రి అని చెబుతారు. దీని వెనుక ఉన్న కథ కూడా చాలామందికి సుపరిచితమే!

బ్రహ్మ, విష్ణుదేవుల మధ్య తమలో ఎవరు గొప్ప అన్న వాదులాట మొదలైందట. ఈ సమస్యని తీర్చేందుకు వారిద్దరూ శివుని ఆశ్రయించగా ఆయన ఒక అగ్నిస్తంభంగా అవతరించాడు. ఆ అగ్నిస్తంభపు చివరను ఎవరైతే తెలుసుకోగలరో వారే గొప్పవారంటూ శివుడు సూచించాడు. అంతట విష్ణువు వరాహరూపంలో స్తంభపు దిగువు భాగాన్ని పెళ్లగిస్తూ, బ్రహ్మదేవుడు హంస రూపంలో స్తంభం పైభాగంలోకి ఎగురుతూ దాని ఆద్యంతాలను కనుగొనే ప్రయత్నం చేశారు. చివరికి వారిరువురూ కూడా శివ స్వరూపానికి మూలం తెలుసుకోలేకపోవడంతో... శివుడు వారి ముందు లింగరూపంలో దర్శనమిచ్చాడు. అదే శివరాత్రినాటి అర్ధరాత్రి వేడుకగా సాగే లింగోద్భవ సమయం. లింగోద్భవ కథని వింటే మనకు శాస్త్రవేత్తలు చెప్పే కొన్ని సంగతులు గుర్తుకురావు. ఈ సృష్టి అనంతం (%ఉఅటఉఅ్‌వ%) అన్నదానికి సూచనగా ఆద్యంతాలు లేని అగ్నిస్తంభం కనిపిస్తుంది. సృష్టి ఎలాగూ అనంతం కాబట్టి, అందులోని ప్రతి చోటూ విశ్వానికి ముఖ్యకేంద్రమే అన్నదానికి ప్రతీకగా లింగారాధనని చెప్పుకోవచ్చు.

ఏకాదశి వ్రతం ఎలాగైతే దశమి నుంచి ఆరంభమవుతుందో... శివరాత్రి కూడా త్రయోదశి నాటి నుంచే మొదలవుతుందని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. త్రయోదశినాడు ఒంటిపూట భోజనం చేయాలనీ, మర్నాడు శివరాత్రి నాడు ఉదయాన్నే స్నానం చేసి శివాలయాన్ని దర్శించుకోవాలని చెబుతున్నాయి. ఇక శివరాత్రి రోజంతా ఉపవాసం చేయాలన్నది తెలిసిందే! శివరాత్రినాటి జాగరణతోనే ఆ ఉపవాసం పరిపూర్ణం అవుతుంది. జాగరణ అంటే కబుర్లతో కాలక్షేపం చేయడమో, సినిమాలు చూడటమో కాదంటున్నారు పెద్దలు. శివనామస్మరణతో, శివధ్యానంతో మనసుని ఆయనయందు లయం చేయడమే జాగరణ లక్ష్యం. శివరాత్రి రోజున జాగరణే కాదు... ఆ రాత్రివేళ ఆయనకు అభిషేకం చేస్తే మరింత ఫలం చేకూరుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అభిషేక ప్రియుడైన శివునికి శివరాత్రి తొలి జాములో పాలతో అభిషేకించి పద్మాలతో పూజ చేయాలి, ఇక రెండో జాములో పెరుగుతో అభిషేకించి తులసిదళాలతో పూజ, మూడో జాములో నేయితో అభిషేకించి మారేడు దళాలతో పూజ, నాలుగో జాములో తేనెతో అభిషేకించి నీలకమలాలతో పూజ సాగించాలి. ఇక ఒకో జాములోనూ ఒకో తీరులో ప్రసాదం (పులగం, పాయసం, నువ్వులు, అన్నం) ఉండాలనీ, ఒకో జాములో ఒకో వేదం నుంచీ మంత్రాలు చదవాలనీ చెబుతారు. శివపార్వతుల కళ్యాణం జరిగింది కూడా శివరాత్రినాడే కాబట్టి, ఈ రోజు శివాలయాలలో జరిగే పార్వతీకళ్యాణాన్ని దర్శించడం కూడా విశేష ఫలితాన్ని అందిస్తుంది. శివరాత్రి రోజున శాస్త్రోక్తంగా పూజలు చేయడం సాధ్యం కాకపోయిన కనీసం శివునికి లింగరూపంలో అభిషేకం చేసుకోమని సూచిస్తున్నారు. ఈనాడు యజుర్వేదంలోని నమకచమకాలను ఉచ్చరిస్తూ సాగే రుద్రాభిషేకాన్ని చేసినా, అలా సాగే అభిషేకాన్ని దర్శించినా కూడా విశేష ఫలితం దక్కుతుంది. ఇక ఇదీ కుదరకపోతే శివ పంచాక్షరి స్తోత్రం, దారిద్ర్య దహన స్తోత్రం, నిర్వాణషట్కం వంటి స్తోత్రాలను పఠిస్తే మనసంతా శివమయం అయిపోతుంది. ఏదీ సాధ్యం కాకపోతే 'ఓం నమశ్శివాయ' అంటూ శివపంచాక్షరిని తల్చుకుంటూ, మదిలో శివుని నిలుపుకుంటే.... ఆ భోళాశంకరుని అనుగ్రహం లభించి తీరుతుంది.

సత్యమేవ జయతే

బుధవారం 26 ఫిబ్రవరి 2025

## మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి ఇల్లు లేని అర్హునికి ఇందిరమ్మ ఇ ల్లు నిర్మించి ఇవ్వాలి.



**సత్యమేవ జయతే : మల్కాజిగిరిమల్కాజిగిరి :** ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి,కాంగ్రె స్ పార్టీ ప్రజాపాలన ఆలోచన, కాబట్టి మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా రు, ఆర్.డి.వో, తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది, మరియు హౌసింగ్ కార్పొరే షన్ అధికార్లు,సిట్టింగ్ ఎమ్.యల్.ఏ, మాజీ ఎమ్.యల్.ఏ,గార్లు కార్పొరేట ర్లు అందరు కలసి ఒకే ఇంటిలో నాల్గు రు అన్నా తమ్ముళ్లున్నవారికి ఇండ్లు లేని,నీరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తప్పని సరిగా ఇప్పుంచాలని అణగా రిన ప్రజల హక్కుల పోరాట కమిటి, గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు డిమాండ్ చేస్తు న్నాయి.లేనిచో ఇల్లులేని ప్రతిపౌరుని మహిళను తట్టిలేపి పెద్దఎత్తునఉద్య మం చేస్తామని హెచ్చరి%శీ%స్తున్నాం. ఫ్రం :-సి.యల్.యాదగిరి,అధ్యక్షులుగద్దర్ అభిమానుల సంఘం.సేల్.నం. 8008000276



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్...ప్రయాగ్ రాజ్ (ఉత్తరప్రదేశ్) గంగా, యమున, సరస్వతి నదుల ఆధ్యాత్మిక సంగమం మహా కుంభమేళ లో భాగంగా కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులు..దైవానుభూతినిచ్చే గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ ప్రదేశం ఆధ్యాత్మిక క్షేత్రంలో వియ్యంకులు ఎన్ వి రమణారెడ్డి, చాముండేశ్వరి దంపతులు, కూతురు మనిషా రెడ్డి, అల్లుడు హిమదీప్ రెడ్డి లతో కలిసి మహా కుంభమేళ స్నానాంతరం పవిత్ర పూజలు నిర్వహించిన సునీతమ్మ, మహేందర్ రెడ్డి దంపతులు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సునీతమ్మ, మహేందర్ రెడ్డి దంపతులు ఆకాంక్షించారు...

## మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు




**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అశోక్ కుమార్ శేట్కర్ కాంప్లెక్స్ లో ఈరోజు బిగ్ టీవీ మరియు నేత్రం ఐ మహాన్వి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు హాస్పిటల్ యాజమాన్యం బృందం, వైద్యులు మరియు వారి సిబ్బందులు మరియు తాహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, హన్మ%శీ%డ్లు మాజీ కౌన్సిలర్,శంకర్ ముదిరాజ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మృతి నీ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన 108 సిబ్బంది



సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధిపుల్కల్ మండల కేంద్రానికి చెందిన బోయిని నవీన్ 108 అంబులెన్స్ లో%జుమీ% గా గత కొన్ని నెలల నుండి విధులు నిర్వహించాడు గత కొన్ని రోజుల క్రితం బోయిని నవీన్ 22 సంవత్సరాలు తన నివాసంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నా ఇట్టి బోయిని నవీన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్. కరీంనగర్ .నిజామాబాద్. వికారాబాద్ .రంగారెడ్డి .సంగారెడ్డి. జిల్లాలలోని 108 అంబులెన్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి తమ వంతు సహాయం కింద రూ. 50 వేల ఒక వంద రూపాయలను మంగళవారం నాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బోయిని నవీన్ తల్లిదండ్రులకు అట్టి రూపాయలను నగదు రూపంలో అందజేశారు అందజేసిన వారిలో పైలెట్లు జగన్ కృష్ణారెడ్డి దేవ గౌడ్ సాయి అనిల్%ఖీూ౧% గోపాల్%జుమీ% విజయ్ కుమార్ 102 పైలెట్లు ప్రవీణ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణోల్లను అణిచేయాలని చూస్తే ఊరుకోం.

### లారీ అసోసియేషన్ విడదీయాలని కుట్ర చేస్తే ఖబడ్దార్




**సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్నగర్-** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరిక సిర్పూర్ కాగజ్నగర్ : కాగజ్నగర్ పట్టణంలో గత 40 సంవత్సరాల నుండి లారీ అసోసియేషన్ నడుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి లారీ అసోసియేషన్ కాగజ్నగర్ ప్రాంతంలో ఏర్పడిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. ఇటీవల కాలంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు లారీ అసోసియేషన్లో విభేదాలు తీసుకొచ్చి, ప్రస్తుతం ఉన్న లారీ అసోసియేషన్ కాదని వేరుగా లారీ అసోసియేషన్ ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తున్నారని,తద్వారా సమస్యలు సృష్టించే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం రోజు లారీ అసోసియేషన్ ఆఫీసులో నిర్వ.ఇంకిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కోనప్ప అనుచరులు ,తెలంగాణ లారీ అసోసియేషన్ ఓనర్స్ ని కాదని,వాళ్లు సొంతంగా లారీ అసోసియేషన్ పెట్టి,సమస్యలు సృష్టిస్తే ఊరుకునేది లేదన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి తెలంగాణలో ఉన్నటువంటి ఓనర్లను అణిచివేయడం సరైనది కాదన్నారు. మీకు నష్టం జరిగితే,ఏమైనా అన్యాయం జరిగితే అసోసియేషన్ లో మాట్లాడుకోవాలి గాని, అసోసియేషన్ విడదీయాలని చూడడం సరైంది కాదన్నారు. ఇది విభేదాలు సృష్టించి, తెలంగాణ ప్రాంతం వారిని అణచివేసే ప్రయత్నంలో భాగమే అని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి కాగజ్నగర్ పట్టణంలో గుంటూరు కాలనీ అని పేరు పెట్టుకున్న తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఏమనలేదని, దాన్ని ఆసరగా తీసుకొని ఇప్పుడు ఆంధ్రా వాళ్ళందరూ కలిసి నూతనంగా లారీ అసోసియేషన్ పెట్టి స్థానికులను అణివేయాలని చూడడం సరి కాదన్నారు.నేను మీలాగా దుర్భాషలాడనని, నేను చదువుకున్న వ్యక్తిగా సంస్కారంత,మీకు చెప్తున్నానని ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడున్న తెలంగాణ ప్రాంత లారీ అసోసియేషన్ కు అన్యాయం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితిలో ఊరుకోమని చెప్పారు. పెద్దవాగు లోపల ఉండి మీరు చేస్తున్న సేవ తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ వాళ్లను అణిచివేయడమే నా అని నిలదీశారు. అంతేకాకుండా మీ గుండాగిరి రోజులు పోయాయని ఇకమీదట మళ్లీ గుండా గిరి చేయాలని చూస్తే ఊరుకోమన్నారు. ఇటీవల రాసపల్లిలో మీ ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన వారు తెలంగాణ వారి భూములను గుంజుకోవాలని చూస్తే ఏం జరిగిందో గుర్తుపెట్టుకోవాలని సలహా ఇచ్చారు. తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టితే ఎట్టి పరిస్థితుల్లో ఉఊరుకోమని కచ్చితంగా తగిన జవాబు చెప్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ఓనర్స్ ప్రెసిడెంట్ యూసుఫ్ మరియు అసోసియేషన్ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వరకట్న వేదింపుల కేసులో ఒక సంవత్సరం జైలు . శిక్ష.

**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్** వరకట్న వేధింపుల కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష. వికారాబాద్ పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్లో 9 .8 .2017 సంవత్సరంలో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నిందితులకు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు 4,000 రూపాయల జరిమానా, ఒకవేళ జరిమానా కట్టని యెడల మరొక్క మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ జూడియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వికారాబాద్ జడ్జి శ్రీకాంత్ గారు తీర్పు ఇవ్వడం జరిగిందని. మహిళా పోలీస్ స్టేషన్ వికారాబాద్ ఇన్స్పెక్టర్ పి. శివచంద్ర తెలిపారు. తేదీ 9.8.2017 రోజున ఆలంపల్లి గ్రామం వికారాబాద్ మండలానికి చెందిన పులిమద్ది శ్వేత భర్త శ్రీనివాస్ పుల్ మద్ది శ్రీనివాస్ పై భార్య శ్వేత మహిళా పోలీస్ స్టేషన్ వికారాబాద్ నందు ఫిర్యాదు చేసినది ఏమనగా తనకు తేదీ14.3.2012 రోజున పులిమద్ది శ్రీనివాస్ తండ్రి మాణిక్యంతో పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని. వివాహ అనంతరం ఒక సంవత్సరం పాటు వారి సంసారం బాగానే ఉందని. వారికి ఒక బాబు సంతానం కూడా ఉన్నారని, ఆ తర్వాత నుండి తన భర్త తాగుడుకు అలవాటు పడి ప్రతిరోజు తాగి వచ్చి అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ శ్రీమతి. నిర్మల, కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జ్ సీట్ ను సమర్పించగా వాదోప వాదనలు విన్న తర్వాత గౌరవ జడ్జ్ శ్రీకాంత్ గారు, నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు రూ.4,000 జరిమానా, ఒకవేళ జరిమాన కట్టని యెడల మరొక మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధముగా పనిచేసిన పి . పి అన్వేషింగ్ అప్పటి విచారణ అధికారి శ్రీమతి నిర్మల, సీడీఓ కృష్ణ,ను హెడ్ కానిస్టేబుల్ లను మహిళా పోలీస్ స్టేషన్ వికారాబాద్ ఇన్స్పెక్టర్ పి. శివచంద్ర అభినందించారు.

# పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ కు ఎమ్మెల్సీ అభ్యర్థులు కరువు

### కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలి

### ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్



**సత్యమేవ జయతే:మెదక్** తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కరువయ్యారని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ,హరీష్ రావు,కేటీఆర్ లు ఉన్న పట్టభద్రుల నియోజక వర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎందుకు పోటీచేయలేదనీ ప్రశ్నించారు.మంగళవారం మెదక్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్ ,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే,పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విష్ణునాథ్ మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనకు సంవత్సరం కాంగ్రెస్ పాలనకు తేడా చూసి పట్టబద్రులందరూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నరేందరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని సూచించారు.తెలంగాణ ప్రజలు మేదావులు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించలనీ కోరారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజీవ్ గాంధీ, మల్లీ ఖార్జున ఖర్గే అభ్యర్థన మేరకు మైనంపల్లి రోహిత్ ను మెదక్ ఎంఎల్ఏ గా గెలిపించారని,ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కూడా గెలిపించాలనీ పట్టభద్రుల ఓటర్లను కోరారు.ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గెలిచిన 14 నెలలో మెదక్ ను అభివృద్ధి చేశామని అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో దోచుకుని దాచుకున్నారని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే సెంట్రల్ మెడికల్ స్టోర్, గవర్నమెంట్ మెడికల్, నర్సింగ్ కలశలను తీసుకువచ్చామన్నారు.విద్య, వైద్యం మీద కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలకు క్యాండిట్ ను పెట్టే పరిస్థితి కూడా లేదని, బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని అన్నారు.భవిష్యత్తులోదేశానికి రాహూల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని ధీమా వ్యక్తం చేశారు.రైతులకు 22 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు మధుసుధన్ రావు, శ్రీనివాస్ చౌదరి, వసంత రాజ్, రాగి అశోక్, గంగాధర్, బొజ్జ పవన్, లక్ష్మీనారాయణ గౌడ్ తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబం మాదిరిగా పని చేస్తూ ముందుకు సాగాలి: మెతుకు ఆనంద్





**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్** ఈరోజు వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బి ఆర్ ఎస్ భవన్ (జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం) లో నిర్వహించిన వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల %ఽ% కార్యకర్తల అంతర్గత సమావేశానికి హాజరైన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్సమావేశంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని వార్డుల వారిగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు %ఽ% కార్యకర్తల అభిప్రాయం మేరకు మాజీ కౌన్సిలర్ గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు గా, సుభాన్ రెడ్డిగారిని కార్యనిర్వాహక అధ్యక్షులుగా మరియు గాంధ్ల మల్లికార్జున్ గారిని జనరల్ సెక్రెటరీ గా నియమించారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్లి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరు ఒక కుటుంబం మాదిరిగా ముందుకు సాగాలని, లిపట్టణ మరియు మండల నాయకులు సంయుక్తంగా పనిచేసి బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, రమేష్ గౌడ్, కృష్ణ రెడ్డి, లక్ష్మణ్, రాములు, గంగారం బి ఆర్ శేఖర్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్ సీనియర్ నాయకులు దేవదాసు, ఆర్. మల్లేశంనాయకులు రమణ, అనంతయ్య, సురేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, షఫీ వికారాబాద్ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు ముర్తుజా ఆలీ వికారాబాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ లు మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలి.

**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** నర్సాపూర్ లో నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లతో ప్రాజెక్టు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి %ణఔ% హైమావతి మేడంగారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా %ణఔ% మేడం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు.



అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి మేడం ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల సూపర్వైజర్లు పాల్గొన్నారు. మరియు టీచర్లు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**సత్యమేవజయతే నారాయణఖేడ్**మనూర్ మండలం డోవూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో ఉపాధ్యాయ వృత్తిని ఎంతో చక్కగా నిర్వహించినారు .ఈ స్వయంపరిపాలన లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేరి మధుసూదన్ రెడ్డి ఉపాద్యాయులు సర్దార్ .విఠల్ రెడ్డి ల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినారు. విద్యార్థులలో కలెక్టర్ గా జైతున్ ఫాతిమా ,డిఇఓ గా లావణ్య .ఎమ్ఈఓ గా భార్గవి .ప్రధానోపాద్యాలుగా రిషి లు మరియు వివిధ విద్యార్థులు ఉపాధ్యాయులు గా అయి ఎంతో ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొనడం జరిగింది .

## ఏడుపాయల జాతరపై పాట సిడి ఆవిష్కరణ



**సత్యమేవజయతే:మెదక్** మెదక్ అభివృద్ధి పోరాట సమితి అధ్యక్షులు, కవి, రచయిత హార్కార్ మహిపాల్ ఏడుపాయల జాతర పై రచించిన పాట సిడి ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన దుర్గామాత జాతర పై పాటను మెదక్ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాసి విడుదల చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం రచయిత హార్కార్ మహిపాల్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దీవెనలతో మెదటి పాటను రాయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మెదక్ అభివృద్ధి పై త్వరలో మరో పాటను రాయనున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు. మెదక్ ప్రాంతానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. భవిష్యత్ తరాలకు మెదక్ చరిత్రను తెలుపేందుకు మరెన్నో కవితలు, రచనలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్,మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్, నాయకులు నల్లాల విజయ్, పూల మల్లేష్, కానుగు రాము,రాజు తదితరులు ఉన్నారు.

## పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి పేదలకు కార్మికులకు పెంచాలి- సిపిఎం డిమాండ్.



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ ... మంగళ వారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పెండింగ్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ లను వెంటనే పూర్తి చేసి నిజమైన పేదలకు కార్మికులకు ఇవ్వాలని నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెండింగ్ ఇండ్లను పర్యవేక్షించడం జరిగింది. సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుపూర్తిగా నిర్మించకుండా పెండింగ్లో పెట్టింది. ఈ ప్రభుత్వమైనా అటువైపు చూసి పెండింగ్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ లను వెంటనే పూర్తి చేసి నిజమైన నిరుపేదలకు పంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. మరియు వికారాబాద్ మునిసిపల్ పట్టణంలో మరియు రూరల్ గ్రామాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయి గ్రామంలో నిజమైన పేదలకు కార్మికులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించుకునేందుకు 10 లక్షల చొప్పున ప్రభుత్వం వెంటనే ఇండ్లు కట్టుకునేందుకు ఇవ్వాలని కోరుతున్నాం. ప్రభుత్వం సర్వే చేసి సర్వే పత్రాలు ఇంకా పంచాయతీ కార్యాలయంలో మండల కార్యాలయంలో పెండింగ్లో ఉన్నవి. వెంటనే పూర్తి చేసి ప్రతి ఒక్క పేదవారికి స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ ఉన్నాము. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పేదలకు ప్రతి పేదవారికి అమలు అయ్యే వరకు ఎర్రజెండా పోరాటాలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల సత్యనారాయణ, మద్దులపల్లి సుదర్శన్, నాయకులు, జోగు లాలయ్య, హరిజ లక్ష్మయ్య, బిల్లపాటి యాదయ్య, చిట్టెంపల్లి ఏళ్లయ, కన్నా, నర్సింహారెడ్డి ,బసిర్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

### అంతు చిక్కని వైరస్ .. వేలాది కోళ్లు మృత్యువాత.



సత్యమేవ జయతే/హత్నూర:అంతు చిక్కని వైరస్తో వేలాది కోళ్లు మృతి చెందిన ఘటన తాజాగా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫామ్ లో మంగళవారం చోటుచేసుకుంది. పౌల్ట్రీ ఫామ్ లో ఉన్న కోళ్లు సుమారుగా 1000 మృతి చెందినట్లు సమాచారం.మృతి చెందిన కోళ్లను ట్రాక్టర్ పై తీసుకువెళ్లి జెసిబితో ఏర్పాటు చేసి గుంతలు కోళ్లను పూడ్చి పెడుతున్నారు. అంతుచిక్కని లక్షణాలతో మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ వర్గాలను కలవరపరుస్తోంది. కొన్ని పౌల్ట్రీల్లో అసాధారణ రీతిలో కోళ్ల మరణాలు సంభవిస్తున్నాయి.వైరస్ సోకి కోళ్లు మృతి చెందడంతో పౌల్ట్రీ నిర్వాహకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులు వైరస్ నివారించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మహా శివ రాత్రి ప్రత్యేకం

**సత్యమేవజయతేతెలంగాణ**నంది కొమ్ముల మధ్య నుంచి శివలింగాన్ని దర్శించడం వెనుక రహస్యం!...
శివాలయంలోకి అడుగుపెట్టగానే పరమేశ్వరునికంటే ముందుగా నందినే దర్శించుకుంటాం. కొందరు నంది రెండు కొమ్ముల మధ్య నుంచీ పరమేశ్వరుని చూస్తే, మరికొందరు ఆయన చెవిలో తమ అభీష్టాలని చెప్పుకొంటారు.

నంది పరమేశ్వరునికి ద్వారపాలకుడు కాబట్టే ఆయనకి అంత ప్రాముఖ్యత.

పరమేశ్వరుడికి అనుంగుభక్తుడు నందీశ్వరుడు. అందుకనే ఆ లయకారకుడు నందిని తన వాహనంగా చేసుకున్నాడు.

ప్రతి శివాలయంలోనూ శివలింగానికి ఎదురుగా నంది విగ్రహం వుంటుంది. ఆలయంలోని మూలవిరాట్టు దర్శనం చేసుకొనే సమయంలో మనస్సుని భగవంతునిపై కేంద్రీకరించాలి.
అందుకే గర్భాలయంలో చాలా చిన్న అఖండదీపారాధన మాత్రమే వాడతారు. మరే ఇతర దేవాలయాలలోనూ లేని విధంగా శివాలయంలో మాత్రమే నంది కొమ్ముల మధ్య నుంచి శివలింగాన్ని చూస్తారు.
సాధారణంగా శివాలయానికి వెళ్ళినప్పుడు మనం ఆలయానికి ప్రదక్షిణ చేసి పరివార(ఇతర)దేవతల దర్శనం చేసి పరమశివున్ని దర్శించుకుంటాము.
కొందరు భక్తులు నందీశ్వరునికి నమస్కరించి వెళ్ళిపోతారు. కానీ అది అసంపూర్ణం దర్శనం అని శాస్త్రములు చెబుతున్నాయి.
పరమ శివుడు ఏ శివాలయంలో అయినా శివలింగ రూపంలో ఉంటాడు. అంటే ఇతర దేవతలలాగ కరచరణాదులు (విగ్రహ రూపం) లేకుండా లింగాకారంగా ఉండే సాకార స్వరూం.




విగ్రహ రూపంలో ఉండే భగవంతుని స్వరూపంను మనస్సు వెంటనే గ్రహించగలదు కానీ, లింగరూపంలో ఉన్న పరమశివుడిని చూస్తూ స్వామి నిజ రూపాన్ని దర్శించడానికి దృష్టిని మనస్సు పై కేంద్రీకృతం చేయాలి.
అందుకే ఎప్పుడూ పరమశివుడి ముందు ఉండే నంది శృంగము(కొమ్ముల) నుంచి శివలింగాన్ని చూస్తూ దృష్టిని మనస్సు పై కేంద్రీకరించి దర్శనం చేసుకోవాలి. నంది యొక్క పృష్ట భాగంను నిమురుచూ, శృంగముల మధ్య నుంచి స్వామిని దర్శించుకోవడం వలన నంది యొక్క అనుగ్రహం కూడా కలిగి మంచి ఫలితాలు కలుగుతాయి.అంతే కాకుండా నంది చెవులలో కోరికలు చెప్పే విధానంలో కూడా ఒక పద్ధతి ఉంది.కుడిచేతిని నందీశ్వరుని చెవికి అడ్డంగా పెట్టి, నెమ్మదిగా గోత్రము, పేరు, కోరిక చెప్పడం మంచిది.

తర్వాత శివాలయంలో ఇచ్చిన పుష్పాన్ని నంది వద్ద పెట్టాలి. గురు, శిష్యుల మధ్య ఎవరూ వెళ్లకూడదు.
అందుకనే నంది విగ్రహం పైన కొమ్ముల మధ్యనుంచి శివదర్శనం చేసుకోవాల్సివుంటుంది.

శంభుడు త్రినేత్రుడు. ఆయన త్రినేత్రం తెరిస్తే సకలా చరాచర జగత్తు తల్లడిల్లుతుంది. అందుకనే నేరుగా శివుని ముందుకు వెళ్లకూడదని పెద్దలు చెబుతారు. దీంతో ముందుగా ఆయన వాహనమైన నంది కొమ్ములపై వేళ్లను ఆనించి దర్శనం చేసుకున్న అనంతరమే మందిరం లోపలికి వెళ్లాలి. దీన్నే శృంగదర్శనం అంటారు.

రాశి చక్రంలోని మిథున రాశి గౌరీ శంకర స్వరూపం. వృషభరాశి నందీశ్వర రూపం. రాశి చక్రం ఉదయించే సమయంలో వృభరాశి, మిథున రాశి కిందుగా, అస్తమించే సమయంలో మిథున రాశి, వృషభరాశి కిందుగాను ఉంటుంది. ఆ కారణం వలనే శివుడు వృషభవాహనుడు, వృషభధ్వజుడు అయ్యాడు.

వృషభం (నందీశ్వరుడు)యొక్క వృషభ బాగాన్ని స్పృషిస్తూ శివుని దర్శించటం వల్ల విధి విహితం. శివాలయంలో నంది కొమ్ముల మధ్య నుంచి శివున్ని దర్శించిన వారికీ కైలాస ప్రాప్తి కలుగుతుందని శివ పురాణలో ఉన్నది. %--
సర్వం శ్రీకృష్ణార్పణమస్తు
లోకా సమస్తా సుఖినోభవన్తు

రేపటి తరానికి బతుకు, భద్రత లతోపాటు భారతీయత కూడా నేర్పండి.

## వద్దయ్య పాలకులారా.. మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్...

### మా ప్రాంతం పచ్చని పల్లెల్లో కంపు యార్డ్ వద్దు... ప్యారానగర్ డంప్ యార్డ్ ను ఎత్తివేయాలని ఏకలవ్య సంఘం సభ్యులు నిరవధిక సమ్మె ...

సత్యమేవ జయతే – గుమ్మడిదల వద్దయ్య పాలకులారా మా పచ్చని వ్యవసాయదారిత ప్రాంతంలో నల్లవల్లి పంచాయితీ ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ నిలిపివేయాలంటూ మంగళవారం 21వ రోజు నల్లవల్లి, గుమ్మడిదల గ్రామ ఏకలవ్య సంఘం సభ్యులు నిరవధిక సమ్మె చేస్తున్నారు సంఘ అధ్యక్షులు బదనపురం వినోద్ మాట్లాడుతూ... గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని లేని పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణాలను తొలగించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని ముట్టడిస్తామని హెచ్చరించారు నల్లవల్లి, ప్యారానగర్, గుమ్మడిదల, కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, తదితర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు సంబంధిత జిల్లా అధికారులు తప్పుడు నివేదికలు ఇవ్వడంతో ఈ డంపింగ్ యార్డ్




ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని తప్పుడు నివేదికలు అందించిన రెవెన్యూ సంబంధిత అధికారులను విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత రైతుల మనోభావాలను పరిగణంలోకి తీసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఏకలవ్య సంఘం సభ్యులు లక్ష్మయ్య, మైసయ్య, చంద్రయ్య, రాజు, లక్ష్మయ్య, ప్రవీణ్, బాలకృష్ణ, రాము, వీరే

## నేడు తాండూరు కు మహా రాష్ట మంత్రి సంజయ్ రాథోడ్ రాక...



**. సత్య మేవ జయతే. వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్** వికారాబాద్ జిల్లా తాండూరు కు మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ వి చేస్తున్నారు . వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం తాండలోని భూకైలాస్ దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఈ వేడుకలకు 26వ తేదీ మహాశివరాత్రి రోజున మంత్రి సంజయ్ రాథోడ్ హాజరుకాన్నారు. మధ్యప్రదేశ్ నుంచి ప్రత్యేక విమానంలో తెలంగాణ చేరుకుంటారని హైదరాబాద్ నుంచి బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో తాండూర్ కు ఒంటిగంటకు రావడం జరుగుతుంది . భూకైలాస్ పూజలు పాల్గొంటారని తెలిపారు. సంజయ్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు .

### కుంభమేళా యాత్ర లో ప్రమాదానికి గురై మృతిచెందిన వారి అంతిమయాత్రలో పాల్గొన్న నారాయణఖేడ్ జహీరాబాద్ శాసనసభ్యులు మరియు మాజీ ఎంపీ



సత్యమేవజయతేబినారాయణఖేడ్ప్రయాగ్ రాజ్ కుంభమేళ యాత్రలో యాక్సిడెంట్ లో మరణించిన ఇరిగేషన్ డీఈ వెంకట్రాంరెడ్డి దంపతుల భౌతిక దేహలకు పూలమాల వేసి నివాళులు తెలిపి అత్యక్రియలకు హాజరైన నారాయణఖేడ్, జహీరాబాద్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,మానిక్ రావు మాజీ ఎంపీ బీబి పాటిల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు ఖేడ్ ఎమ్మెల్యే డీఈ వెంకట్రాంరెడ్డి తండ్రిని ఓదార్చి ధైర్యం చెప్పి మీ కుటుంబనికి పిల్లలకీ ఏ సహాయానికీ అయినా ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు.ఈ అంతిమయాత్రలో తోటి ఉద్యోగులు,ఇతర నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

### నీటి వినియోగం తగ్గించాలని ఏపీకి కేఆర్ఎంబి ఆదేశం



సత్యమేవజయతేహైదరాబాద్లో సోమవారం జరిగిన సమావేశంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. శ్రీశైలం నుంచి నీటి వినియోగం తక్షణమే తగ్గించాలని, కేవలం తాగునీరే తీసుకోవాలని ఏపీని ఆదేశించింది. నాగార్జున సాగర్ కుడి కాల్వ నుంచి ఏపీ తీసుకునే నీరు 7 వేల క్యూసెక్కులకు తగ్గించాలని కేఆర్ఎంబి పేర్కొంది. బుధవారం మరోసారి సమావేశం జరగనుండగా, ఇరు రాష్ట్రాలకు సంబంధించిన నీటి విడుదలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

### వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్కంగ్టి మండల కేంద్రానికి చెందిన అంజా గౌడ్ కుమారుడు గణేష్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణా ముదిరాజ్, శ్రీనివాస్, కృష్ణ గౌడ్, నాగ గౌడ్, శ్రీను తదితరులు ఉన్నారు.

### ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తు దారుల వెరిఫికేషన్ పూర్తి చెయ్యాలి౹- జి. హెచ్. ఎం సి కమీషనర్ ఇలాంబర్తి తో కార్పొరేటర్ శ్రవణ్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : జి. హెచ్.ఎం.సి కమీషనర్ శ్రీ ఇల్లంబర్తి గారిని కలిసి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన స్కీం లో అప్లై చేసుకున్న వారి వెరిఫికేషన్స్ పూర్తి చేసి సంబంధిత జిల్లా కలెక్టర్ గారికి పంపాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.
ఆధార్ కార్డు లో హైదరాబాద్ అని ఉన్నవారి అప్లికేషన్స్ హైదరాబాద్ కలెక్టర్ వద్ద ఆగి పోయినాయని వాటిని సమన్వయము చేసుకోవాలని అధికారులను కోరడం జరిగింది.
సానూకూలంగా స్పందించిన కమీషనర్ గారు,అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ గారిని పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.
కేంద్ర ప్రభుత్వం స్కిల్డ్ లేబర్ కోసం పెట్టిన స్కీమ్స్ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారికీ దూరం అవుతున్నాయాన్నారు శ్రవణ్.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపం

### సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలి

**సత్యమేవ జయతే – ఆసిఫాబాద్**ఆసిఫాబాద్ : తెలంగాణ ప్రాంత బిజెపి కేంద్రమంత్రులు,ఎమ్మెల్యే,ఎంపీలు ఏం చేస్తున్నారు? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు చెప్పలేని బాధలు అనుభవిస్తున్నారు.

మంగళవారం రోజు సిర్పూర్ కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులను కలిసి,పత్తి మిల్లుల యాజమాన్యాలను కలిసి అక్కడి పరిస్థితులు,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నాను.

సిసిఐ పత్తి కొనుగోలు ఆపడం వల్ల రైతులు నష్టపోయారు

సాంకేతిక లోపాలని చెబుతూ,ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే కుట్ర చేశారని ఆరోపించారు.

సిసిఐ సాంకేతిక లోపాలు అని చెప్పడం అనుమానంగా ఉంది,అందుకే సిసిఐ కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్‌తేమ,క్వాలిటీ వంటి కారణాలు చెప్పి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ,15 రోజులపాటు రోడ్లపై పడిగాపులు కాసేలా చేస్తున్నారు

సిసిఐ కొనుగోలు చేయకపోవడం వల్ల క్వింటాల్ కు 7421 రూపాయల బదులు, దళారులు 6500 రూ.లకు క్వింటాల్ చొప్పున కొని రైతులకు అన్యాయం చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పత్తి కొనుగోలుకు సంబంధించి సిసిఐతో గానీ,కేంద్రప్రభుత్వంతో ఎందుకు మాట్లాడలేదు?

వ్యవసాయశాఖ మంత్రి రైతులను ఎందుకు పట్టించుకోవడం లేదు?

తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు,8 మంది




ఎంపిలు,స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే కూడా ఎందుకు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు

కేంద్ర వ్యవసాయమంత్రితో మాట్లాడి, సిసిఐ మార్చి 15 వరకు పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో,ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం పత్తి పంటకు పేరుగాంచిందన్నారు.

కేసిఆర్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు లోనుకాలేదు

రైతులు పులులు,అడవి పందులు,ఎరువులు,మందులు వంటి అనేక సమస్యలు అధిగమించి పంట పండిస్తే,ప్రైవేట్ వాళ్లకు అమ్ముకునే దుస్థితి కెసిఆర్ సమయానికి రైతుబంధు ఇచ్చి పెట్టుబడి సాయం చేసేవారు.కాంగ్రెస్ వచ్చిన తర్వాత,రైతు భరోసా,రైతు రుణమాఫీ, కౌలు రైతులకు 15000,రైతు కూలీలకు 12000 ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశారని తెలిపారు. మార్చి 15 వరకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేయకుంటే రైతులందరం కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తాం

డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు
సిర్పూర్ నియోజకవర్గం,ఆసిఫాబాద్ జిల్లా.

# తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత

**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ : ప్రపంచ మేధావి. రాజ్యాంగ న్యాయ శాస్త్రం

పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమును ఏర్పాటు చేయాలని చీఫ్ జస్టిస్ గారికి విజ్ఞాపన పత్రము సమర్పించడం జరిగింది ఇప్పటికే సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ( న్యూఢిల్లీ ) ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమును చీఫ్ జస్టిస్ గారి నేతృత్వంలో గతంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు 2024 స్వతంత్ర దినోత్సవా ల సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుని విగ్రహం ను ఏర్పాటు చేస్తామని హైకోర్టు చీఫ్ జస్టిస్ గారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఈ హామీ నెరవేర్చటంలో భాగంగా విగ్రహం పునాది కూడా తెలంగాణ హైకోర్టులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కాన్స్టిట్యూషన్ లా పితామహులు అంబేద్కర్ గారిని సరైన రీతిలో గౌరవించే ఉద్దేశంతో ఆయన ఆశలు సాధన కోసం సమతా సమాజం నిర్మాణానికి ప్రజాస్వామ్య సెక్యులర్. రిపబ్లిక్ బలమైన వ్యవస్థ

దృఢమైన ఇండియా. సమాజ నిర్మాణానికి జ్యుడీషియల్ వ్యవస్థలో ఆయన చెప్పిన సూత్రాలను అమలుపరచాల్సి ఉందన్నారు ఆ మహనీయుని ఆశయ సాధనలో భాగంగా ఆయన విగ్రహమును ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేస్తూ చీఫ్ జస్టిస్ క్లారిటీ గారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలోనేషనల్



సమతా లాయర్స్ ఆర్గనైజేషన్. ఐ ఎస్ ఎల్ ఓ అధ్యక్షులు పుట్ట పద్మారావు. ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్. తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గోలి నరేష్ హైకోర్టు సామ్రాట్ నరేంద్రబోయిల్ల నరసింహ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ వార్షికోత్సవం ఉచిత పతాంజలి

# యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం

### నూనె సురేందర్ గురూజీ మరియు గారెల

### వెంకటేష్ ముదిరాజ్ గురువుగారికి ఘన సన్మానం

### షేక్ ఖాసిం మరియు ఆనంద్ రావు, భేరి

### రామచందర్ యాదవ్

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : గంట యోగ – జీవితకాల ఆరోగ్యకర జీవితం : బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు

నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు అని గుల్మోహర్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు. యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్ మరియు క్యాన్సర్ వంటి దీర్యకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు. ఏడు సంవత్సరాల నుండి





గుల్మోహర్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు.

సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీభేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే

ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్టిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్ నాయక్ ధనలక్ష్మి, కీమ్చంద్, శ్రీశైలం,సురేష్ , శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, మరియు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మతోడు.. తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయని నాకు తెలియదు : కేటీఆర్

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహిళలు దూషిస్తున్న వైనంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. అమ్మతోడు.. తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయని కూడా నాకు తెలియదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పాలన అంటే ఏంటో ఇప్పుడిప్పుడే మనోళ్లకు అర్థమవుతుంది. నిజంగా చెబుతున్నా.. మీరు నమ్ముతరో లేదో తెలియదు కానీ.. అమ్మతోడు చెబుతున్నా.. తెలుగు భాషలో ఇన్ని తిట్లు ఉంటాయని నాకు తెలియదు. అరెరె.. ఏం తిట్టుడు అయ్యా అది. భయం లేదు, భక్తి లేదు గొట్టం పెట్టుడే ఆలస్యం.. రమ్మను వాన్ని అంటుర్రు. యేడికెళ్లి వస్తడు వాని భయం వానికుంది.. వస్తే వీపు పగులగొట్టే ఉన్నరు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై మహిళలు దుమ్మెత్తి పోస్తున్న సంగతి తెలిసిందే. తులం బంగారం, స్కూటీలు, నెలకు రూ. 2500, పెన్షన్ల పేరుతో తమను మోసం చేసిండని మహిళలు రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తుతున్నారు. కాంగ్రెస్ పాలనపై మహిళలను పలుకరిస్తే చాలు.. తిట్టకూడని తిట్లతో రేవంత్‌ను ఉతికి ఆరేస్తున్నారు. ఇంకోసారి రేవంత్ రెడ్డి సీఎం అయ్యే ప్రసక్తే లేదని మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు.

– దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్.. కడియం శ్రీహరికి కేటీఆర్ సవాల్

మేధావిలా డైలాగులు కొట్టుడు కాదు.. దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం కావాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన



మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు గుంజుకునే ప్రయత్నం చేసిండు రేవంత్ రెడ్డి. కానీ స్థానిక రైతులు అధికారులకు నిరసన తెలిపి అక్కడ్నుంచి పంపించేశారు. ఇక రేవంత్ రెడ్డికి అహం దెబ్బతిని 40 మందిని జైల్లో పెట్టించిండు. అందులో దళిత, గిరిజన రైతులు ఉన్నారు. వారందరిని పరిగి, సంగారెడ్డి, చర్లపల్లి జైలుకు పంపించారు. ఆ రైతుల తరఫున అన్ని కమిషన్లను కలిసి సీఎం రేవంత్ ప్రవర్తనతో పాటు కాంగ్రెస్ పాలకుల గురించి వివరించాం. మొత్తానికి న్యాయపోరాటం చేసి రైతులను జైళ్ల నుంచి విడిపించామని కేటీఆర్ గుర్తు చేశారు.

కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు..

ఇక ఇటీవలే నేను లగచర్ల పోయాను. 30 వేల మందికి పైగా తరలివచ్చారు. రేవంత్ రెడ్డిని తరిమికొడుతాం అని హెచ్చరించారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికే దిక్కు లేదు.. మీ కడియం శ్రీహరి ఉంటాడా అని అడుగుతున్నాను. తెల్లారిలేస్తే నీతులు మాట్లాడుతడు.. ప్రపంచంలో నా కంటే మేధావి ఎవరు లేరన్నట్టు ప్రవర్తిస్తుండు.. ఆ లెవల్‌లో ఫోజులు కొడుతుండు కడియం శ్రీహరి. మరి నీతివంతమైన డైలాగులు కొట్టే పెద్దమనిషి.. ఏమన్న ఇజ్జత్ ఉంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రా. దమ్ముంటే రా.. భీకరమైన డైలాగులు ఎందుకు.. నిజంగా నీవు చేరిన కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందనుకుంటే రాజీనామా పెట్టు.. ఉప ఎన్నికకు రా. సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నాం.. న్యాయం జరుగుతది.. 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. బరాబర్ కొట్లాడాలి.. వీళ్ల సంగతేంటో తేల్చాలి అని కేటీఆర్ అన్నారు.

గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది..

మోసపోయామని ప్రజలకు కూడా అర్థమైంది.. ప్రజలకు కూడా తెలియాలి.. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తది.. రేవంత్ రెడ్డిని చూసిన తర్వాతనే కేసీఆర్ విలువ తెలుస్తుంది. ప్రజలకు కూడా తెలిసిరావాలి. రుణమాఫీ లేదు, రైతుబంధు, కల్యాణలక్ష్మి లేదు. తెలంగాణ రైతులకు టకీటకీమని డబ్బులు పడడం లేదు కానీ.. టకీటకీమని ఢిల్లీలో మాత్రం మోగుతుంది.. ఎందుకంటే పదవిని కాపాడుకోవాలి కాబట్టి. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వద్ద దోచుకుని ఢిల్లీలో అప్పజెప్పుతుండు అని కేటీఆర్ ఆరోపించారు.

# -వికారాబాద్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య .



. సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.చేవెళ్ల నియోజకవర్గం పలు సమస్యల పై సౌత్ సెంట్రల్ రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గారిని కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య .ఈ సందర్భంగా హైదరాబాద్ –పూర్ణ ప్యాసింజర్ ను చిట్టిగిద్ధ

రైల్వే స్టేషన్ లో ఆపాలని, హుబ్లీ ఎక్స్ ప్రెస్స్ ,మచిలీపట్నం – బీదర్ మరియు ఎల్.టి.టి. ట్రైన్ ను శంకర్పల్లి రైల్వే స్టేషన్ లో ఆపాలని, అంతేకాక

నవాబుపేట్ మండలంలో ఒకటి చించల్ పేట్, చిట్టి గిద్ద మరియు ముబారక్ పూర్ గ్రామాలలో మూడు అండర్ రైల్వే బ్రిడ్జి లు మంజూరు చేయాలని మేనేజర్ గారికి వినతి పత్రం అందజేశారు.

### పలువురిని పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి







సత్యమేవజయతేబినారాయణఖేడ్ నారాయణఖేడ్:నియోజకవర్గం నిజాంపేట్ గ్రామం చెందిన కాంగ్రెస్ మండలం నాయకులు రాధాకిషన్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారికీ కుటుంబ సభ్యులకు పరామర్శించినారు అలాగే మద్వార్ గ్రామానికి చెందిన శివరాజ్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు యాక్సిడెంట్ గాయ పడిన విషయం తెలుసుకొని వారి యోగ క్షేమలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం కల్పించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి,లింగా రెడి, మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప,రఘోత్తము రెడ్డి, రామగౌడ్. కిష్టాగౌడ్. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సత్యమేవజయతే మనూర్**మనూర్ మండల పరిధిలోని ఎల్గొయ్ గ్రామ ఆప్తులు కిందొడ్డి నర్సింలు కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి అశోక్ రావు పాటిల్,శివాజీ పాటిల్, సిమాన్, లక్ష్మన్,రవి,బాల్ రాజ్,తదితర నాయకులు పాల్గొన్నారు

# సత్యమేవ జయతే



## మామూలు పోలీసు అనుకున్నావా.. లేడీ సింగం ఇక్కడ అని సినిమా టైపులో డైలాగులు చెప్పలేదు కానీ, ఆ రేంజిలో ఇచ్చి పారేసింది ఒక లేడీ ఎస్సై.



సత్యమేవ జయతే- కర్ణాటకఒక హత్యాయత్నం కేసులో ముద్దాయిగా ఉన్న రౌడీని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించిన మహిళా ఎస్సైపై దాడికి ప్రయత్నించాడు. అయితే, ఆ మహిళా ఎస్సై సింగంలా విరుచుకు పడింది. తుపాకీతో రౌడీని కాల్చేసింది. పోలీస్ ఫైర్:కర్ణాటకలోని శివమొగ్గ భద్రావతిలోని పాత పేపర్ టౌన్ ప్రాంతంలో సిద్ధిక్ అనే రౌడీ ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం, సిద్ధిక్‌ను గ్యాంగ్ వార్ లో మరో రౌడీ షాహిద్ ఖురేషి (27) కత్తితో నరికి చంపాడు. హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు ఖురేషి కోసం వెతుకుతున్నారు. పట్టణంలోని మారుమూల ప్రాంతంలోని ఒక ఇంట్లో తలదాచుకున్న షాహిద్ ఖురేషిని సోమవారం ఉదయం 6:00 గంటలకు ఓల్డ్ పేపర్ టౌన్ పోలీసులు చుట్టుముట్టారు

పోలీస్ ఫైర్: అయితే, షాహిద్ ఖురేషి పోలీసు అధికారి నాగరాజ్ పై దాడి చేశాడు. దీంతో షాక్ కు గురైన ఎస్ఐ నాగమ్మ తన తుపాకీతో గాల్లోకి ఒక రౌండ్ కాల్పులు జరిపి వారిని లొంగిపోవాలని హెచ్చరించింది. కానీ, అతను వినలేదు. దీంతో నాగమ్మ అతని ఎడమ కాలుపై కాల్చింది. తుపాకీ దెబ్బకు కుప్పకూలిన ఖురేషీని పోలీసులు అదుపులోకి తీసుకుని చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదేవిధంగా రౌడీ దాడిలో గాయపడిన పోలీసు నాగరాజ్ కు కూడా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. రౌడీ దాడి చేస్తున్న సమయంలో ధైర్యంగా వ్యవహరించడమే కాకుండా.. చట్టప్రకారం వ్యవహరించిన ఎస్సై నాగమ్మ ను అందరూ అభినందిస్తున్నారు

### తెలంగాణలో ఇవాళ, రేపు స్కూళ్లకు సెలవులు..!!




సత్యమేవ జయతే-హైదరాబాద్: తెలంగాణలో ఇవాళ, రేపు స్కూళ్లకు సెలవులు ఉండనున్నాయని అధికారులు ప్రకటించారు. తెలంగాణలో ఇవాళ మొత్తం విద్యాసంస్థలకు ప్రభుత్వం శివరాత్రి హాలిడే ప్రకటించింది.అయితే.. కొన్ని జిల్లాలకు రేపు కూడా హాలిడే ఉండనుంది. శివరాత్రి సందర్భంగా ఇవాళ విద్యాసంస్థలకు సెలవు ఉండనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో మూడు ఉమ్మడి జిల్లాల విద్యాసంస్థలకు ప్రభుత్వం శివరాత్రి మరుసటి రోజున కూడా సెలవు ప్రకటించింది. ఈనెల 27వ తేదీన అంటే రేపు టీచర్స్ ఎమ్మెల్సీ, పట్టభద్రులు ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ -నిజామాబాద్-అదిలాబాద్-మెదక్, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల్లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కొత్త జిల్లాల ప్రకారం.. 24 జిల్లాల్లో%ౌ% ఇవాళ, రేపు స్కూళ్లకు సెలవులు ఉండనున్నాయని ప్రకటించారు అధికారులు.

### నెల 8వ తేదీన (శనివారం) జాతీయ లోకదలాత్ లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం- సమన్యాయం పొందగలరు.



సత్యమేవ జయతే- సంగారెడ్డిజాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్చ్ నెల 8వ తేదీన (శనివారం) జాతీయ లోకదలాత్ లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం- సమన్యాయం పొందగలరు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో అనగా సంగారెడ్డి ,జహీరాబాద్, జోగిపేట్ మరియు నారాయణఖేడ్లలో ఈ జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ ప్రజలు ,కక్షిదారులు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ .జి .భవాని చంద్ర కోరారు

## పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే పాఠశాలలు కళాశాలలకు ఈనెల 26, 27న సెలవు.

సత్యమేవ జయతే- సంగారెడ్డిఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రక్షణ కవచంలా మారిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పార్టీని ఖతం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కైయ్యాయని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల వివాహాలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మోసం చేసిండు రేవంత్ రెడ్డి. రూ. 15 వేలు రైతు భరోసా, రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తా అని మాయ మాటలు చెప్పిండు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 450 రోజులు అవుతుంది. రోజుకు ఒకరి చొప్పున 450 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి లేదు. భారతదేశంలో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా తగ్గించింది కేసీఆర్ ప్రభుత్వం అని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పింది. కానీ మళ్లా ఆత్మహత్యలు మొదలయ్యాయి. మరి కాలం తెచ్చిన కరువా..? కాంగ్రెస్ తెచ్చిన కరువా..? అర్థం చేసుకోవాలి. కేసీఆర్ మీద కోపంతోనే మేడిగడ్డ రిపేర్ చేయడం లేదు. శివుడు గంగను కిందకు తీసుకువస్తే.. కేసీఆర్ గంగను పైకి తెచ్చిండు. కానీ రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టారు అని కేటీఆర్ తెలిపారు.

ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలిపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు రాలేదు..?

కాళేశ్వరంలో ఒక బ్యారేజ్‌లో ఒక పర్రె వడితే.. దానికి కాంగ్రెస్ నేతలతో పాటు మీడియా ప్రతినిధులు కూడా లొల్లి పెట్టిండ్రు. మరి ఇవాళ సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఎవరు మాట్లాడరు. కాంగ్రెస్, బీజేపోడు నోరెత్తడు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోతే మాట్లాడరు. ఖమ్మం వద్ద పెద్దవాగు కొట్టుకుపోతే ఎవరు మాట్లాడరు. రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా బీజేపీ ఉంది. కాళేశ్వరంలో ఒక పిల్లర్‌కు పర్రె వడితే.. ఎన్డీఎస్ఏ వాలిపోయింది. మరి ఇవాళ ఎస్ఎల్‌బీసీలో టన్నెల్ కూలి దాదాపు 72 గంటలు అవుతుంది మరి ఎందుకు ఎన్డీఎస్ఏ రాలేదు. ఏ బీజేపోడు మాట్లాడడు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడం లేదు. ఏం ఇబ్బంది వచ్చింది. సుంకిశాల కూలిపోతే గవినోళ్ల శ్రీనివాస్ ఆర్టీఐ కింద రఖాస్తు పెట్టుకుంటే.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. సమాధానం ఇవ్వమని చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన

ఈ రెండే కాదు.. ఎన్నికల ప్రచారంలో మోదీ వచ్చి.. కాంగ్రెస్ పార్టీ అవినీతి ప్రభుత్వాన్ని నడుపుతుంది.. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని గర్జించిండు. కానీ ఇంత వరకు చర్య లేదు. రేవంత్ రెడ్డి బామ్మర్ది కంపెనీ శోధా 2 కోట్ల లాభం ఆర్జించింది. అమృత్ స్కీంలో రూ. 1137 కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చిండు బామ్మర్ది కంపెనీకి రేవంత్ రెడ్డి. దీని మీద విచారణ చేయాలని సంబంధిత కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశాం. ఆరు నెలలు అవుతంది.. ఇప్పటి వరకు స్పందన లేదు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్ అయింది.. ఏం జరిగిందో తెలియదు కానీ ఇప్పటి వరకు ఎవరూ నోరు విప్పడం లేదు. ఇవన్నీ దేనికి సంకేతం.. ఎవరు ఎవర్ని కాపాడుతున్నారు. రేవంత్ రెడ్డి బీజేపీ మీద పల్లెత్తు మాట మాట్లాడం లేదు. కేసీఆర్ మీదనే మాట్లాడుతున్నడు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ పార్టీ ఉంటే.. కాంగ్రెస్, బీజేపీ ఆటలు సాగవని తెలుసు కాబట్టి.. ఆ ఇద్దరు కలిసి కేసీఆర్ పార్టీని ఖతం చేయాలన్నదే ఆలోచన. అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్మక్కై సక్సెస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు

35 సార్లు ఢిల్లీకి వెళ్లి చేసిందేమిటీ..? 36వ సారి వెళ్లి ఇప్పుడు పీకేదేంటి..? రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

అధికార కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్ ప్రభుత్వం పతనానికి సంకేతం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికీ 35 సార్లు ఢిల్లీ వెళ్లి చేసిందేమిటీ..? తాజాగా ఇవాళ 36వ సారి ఢిల్లీకి వెళ్లిండు.. ఇప్పుడు పీకేదేంటి..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 15 నెలల కాలంలోనే అధికార పార్టీని వదిలిపెట్టి బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటే.. ఆ పార్టీ పాలన ఏంటో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు విసుగు వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లోనూ పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నేతలు టీఆర్ఎస్‌లో చేరారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు కోపం వస్తుందని కేటీఆర్ తెలిపారు.

గత 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకో దిక్కు ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగి 8 మంది కార్మికులు సొరంగంలో ఇరుక్కుపోయారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాడు. ఆ ఎన్నికతో గవర్నమెంట్ మారేది లేదు.. ప్రభుత్వం తలకిందులు అయ్యేది లేదు. కానీ దాని కోసం హెలికాప్టర్‌లో పోయి మాట్లాడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

రైతు ఆత్మహత్యలు, కార్మికులు ఇరుక్కుపోతే సోయి లేకుండా గాల్లో చక్కర్లు కొడతున్నాడు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా 36వ సారి ఢిల్లీకి పోయిండు. ఏం పీకారు ఢిల్లీకి వెళ్లి. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నాడు. రాష్ట్రానికి హోం మంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేదు. మంత్రులను నియమించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను, ఆయన ఆనవాళ్లను మాయం చేస్తా అంటుండు. తెల్లారిలేస్తే కేసీఆర్ జపం చేయని రోజు ఉండదు. నిద్రలో కూడా కేసీఆరే యాదికి వస్తున్నట్లుంది. వాస్తవం ఏందంటే.. రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు దగ్గరి దోస్తులకు ఇలా చెప్పుకున్నడంట.. మనం గెలుస్తలేం.. ప్రతిపక్షంలో ఉండి గట్టిగా కొట్లాడాలి.. కేసీఆర్ ఉన్నన్ని రోజుల గెలువం అని చెప్పుకున్నడట. కానీ ప్రజలు లక్కీలాటరీలో ఆయనను గెలిపించారని కేటీఆర్ తెలిపారు.

## రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రభుత్వం అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు





సత్యమేవ జయతే- తెలంగాణ అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి ప్రారంభించింది. దీనిలో భాగంగా, ఏయే జిల్లాల్లో ఎంత అసైన్డ్ భూమి ఉందో వివరాలను సేకరించింది. ఇతర రాష్ట్రాల్లో అసైన్డ్ భూములకు ఏ హక్కులు అందించబడ్డాయో కూడా అధ్యయనం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు తేలింది.5.36 లక్షల ఎకరాలు డిజిటల్ సంతకం చేయలేదని తేలింది. కొనుగోలు మరియు అమ్మకంతో సహా అన్ని యాజమాన్య హక్కులను రైతులు మరియు అసైన్డ్ భూముల లబ్ధిదారులకు అందిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మే 6, 2022న వరంగల్ రైతు ప్రకటనలో ప్రకటించారు. దీని ప్రకారం, రైతులకు హక్కులు ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. చాలా మంది రైతులు తమ అవసరాల కోసం ఇచ్చిన అసైన్డ్ భూములను ఇప్పటికే విక్రయించారని తెలిసింది. అయితే, ఇదంతా నోటరీల ద్వారా జరిగింది.

దళితులు, గిరిజనులు మరియు పేదలకు ఇచ్చే అసైన్డ్ పట్టాలకు యాజమాన్య హక్కులు ఇస్తే, వారు తమ అవసరాల కోసం వాటిని విక్రయించగలరని ప్రభుత్వం విశ్వసిస్తుంది. గతంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, అసైన్డ్ భూములను పంపిణీ చేసేవారు. 20 సంవత్సరాల అప్పగింత తర్వాత హక్కులు కల్పించాలని వారు యోచిస్తున్నట్లు తెలిసింది. ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 2.05 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ఆ తర్వాత ఆదిలాబాద్‌లో 1.77 లక్షల ఎకరాలు, కామారెడ్డిలో 1.31 లక్షల ఎకరాలు, మెదక్‌లో 1.49 లక్షల ఎకరాలు, నల్గొండలో 1.41 లక్షల ఎకరాలు, నిజామాబాద్‌లో 1.31 లక్షల ఎకరాలు ఉన్నాయి. ప్రతి రాష్ట్రానికి దాని స్వంత విధానం ఉంది..పేదలకు అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడంలో ప్రతి రాష్ట్రం భిన్నమైన విధానాన్ని అమలు చేసింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ వాటిని అధ్యయనం చేస్తోంది. 20 సంవత్సరాల తర్వాత అసైన్డ్ భూములపై అసైన్దారులకు యాజమాన్య హక్కులను కల్పించాలని ఉమ్మడి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల చాలా మంది పేద రైతులు తమ అవసరాల కోసం కొనుగోలు మరియు అమ్మకం చేసుకునే అవకాశం లభించింది.కర్ణాటకలో 15 సంవత్సరాలు, తమిళనాడులో 20 సంవత్సరాలు మరియు కేరళలో 25 సంవత్సరాలు హక్కులను కల్పించడానికి చట్టాలు మరియు ఆదేశాలు అమలు చేయబడుతున్నాయి. మధ్యప్రదేశ్ మరియు యుపిలలో, హక్కులు 10 సంవత్సరాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మార్చి 26, 2021న అప్పటి సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీలో అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పిలిపించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని, నిర్ణయం తీసుకుంటే వారికి మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఆ తర్వాత, అన్ని పథకాల మాదిరిగానే అసైన్డ్ విషయాన్ని కూడా గాలికి వదిలేశారు. ఈసారి కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా నిర్ణయం తీసుకుంటారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

%అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి ప్రారంభించింది. దీనిలో భాగంగా, ఏయే జిల్లాల్లో ఎంత అసైన్డ్ భూమి ఉందో వివరాలను సేకరించింది. ఇతర రాష్ట్రాల్లో అసైన్డ్ భూములకు ఏ హక్కులు అందించబడ్డాయో కూడా అధ్యయనం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నట్లు తేలింది.

5.36 లక్షల ఎకరాలు డిజిటల్ సంతకం చేయలేదని తేలింది. కొనుగోలు మరియు అమ్మకంతో సహా అన్ని యాజమాన్య హక్కులను రైతులు మరియు అసైన్డ్ భూముల లబ్ధిదారులకు అందిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మే 6, 2022న వరంగల్ రైతు ప్రకటనలో ప్రకటించారు. దీని ప్రకారం, రైతులకు హక్కులు ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. చాలా మంది రైతులు తమ అవసరాల కోసం ఇచ్చిన అసైన్డ్ భూములను ఇప్పటికే విక్రయించారని తెలిసింది. అయితే, ఇదంతా నోటరీల ద్వారా జరిగింది.

దళితులు, గిరిజనులు మరియు పేదలకు ఇచ్చే అసైన్డ్ పట్టాలకు యాజమాన్య హక్కులు ఇస్తే, వారు తమ అవసరాల కోసం వాటిని విక్రయించగలరని ప్రభుత్వం విశ్వసిస్తుంది. గతంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, అసైన్డ్ భూములను పంపిణీ చేసేవారు. 20 సంవత్సరాల అప్పగింత తర్వాత హక్కులు కల్పించాలని వారు యోచిస్తున్నట్లు తెలిసింది. ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 2.05 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. ఆ తర్వాత ఆదిలాబాద్‌లో 1.77 లక్షల ఎకరాలు, కామారెడ్డిలో 1.31 లక్షల ఎకరాలు, మెదక్‌లో 1.49 లక్షల ఎకరాలు, నల్గొండలో 1.41 లక్షల ఎకరాలు, నిజామాబాద్‌లో 1.31 లక్షల ఎకరాలు ఉన్నాయి. ప్రతి రాష్ట్రానికి దాని స్వంత విధానం ఉంది..

పేదలకు అసైన్డ్ భూములపై హక్కులు కల్పించడంలో ప్రతి రాష్ట్రం భిన్నమైన విధానాన్ని అమలు చేసింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ వాటిని అధ్యయనం చేస్తోంది. 20 సంవత్సరాల తర్వాత అసైన్డ్ భూములపై అసైన్దారులకు యాజమాన్య హక్కులను కల్పించాలని ఉమ్మడి ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల చాలా మంది పేద రైతులు తమ అవసరాల కోసం కొనుగోలు మరియు అమ్మకం చేసుకునే అవకాశం లభించింది.కర్ణాటకలో 15 సంవత్సరాలు, తమిళనాడులో 20 సంవత్సరాలు మరియు కేరళలో 25 సంవత్సరాలు హక్కులను కల్పించడానికి చట్టాలు మరియు ఆదేశాలు అమలు చేయబడుతున్నాయి. మధ్యప్రదేశ్ మరియు యుపిలలో, హక్కులు 10 సంవత్సరాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మార్చి 26, 2021న అప్పటి సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీలో అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పిలిపించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని, నిర్ణయం తీసుకుంటే వారికి మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఆ తర్వాత, అన్ని పథకాల మాదిరిగానే అసైన్డ్ విషయాన్ని కూడా గాలికి వదిలేశారు. ఈసారి కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా నిర్ణయం తీసుకుంటారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అసైన్డ్ టైటిల్స్ నోటరీల చేతుల్లోకి మారాయి

ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు, వారు పేదలకు సాగు కోసం దశలవారీగా భూమిని కేటాయించారు. అసైన్డ్ చట్టం ప్రకారం భూమిని పొందిన యజమానికి తప్ప, మరెవరికీ దానిపై అధికారం లేదు. దానిని అమ్మడం, దానం చేయడం లేదా బహుమతిగా ఇవ్వడం సాధ్యం కాదు. పేదల అవసరాలను ఉపయోగించుకుని ధనవంతులు తమ అసైన్డ్ భూములను తక్కువ రేటుకు తీసుకునే పరిస్థితి ఉన్నందున, అప్పటి ప్రభుత్వం అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టం -1977ను తీసుకువచ్చింది.

ఇప్పుడు ఈ చట్టాన్ని సవరించి, అసైన్డ్ భూములపై ఎంతకాలం హక్కులు ఇవ్వాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. అయితే, కొంతమంది పేదలు తమ అవసరాల కోసం నోటరీ పత్రాలపై అసైన్డ్ భూములను అమ్మేశారు. ఈ ప్రాంతం కూడా లక్షల్లో ఉంటుందని అంచనా. మరోవైపు, అసైన్డ్ భూముల పంపిణీ సమయంలో వ్యవసాయ భూములు మరియు గ్రామీణ ప్రాంతాలుగా ఉన్న కొన్ని ప్రాంతాలు ఇప్పుడు పట్టణ ప్రాంతాలు మరియు వాణిజ్య కేంద్రాలుగా మారాయి. కొన్ని జిల్లాల్లో, ఒక ఎకరం కోట్ల విలువైనది.

గత ప్రభుత్వం 2018లో అసైన్డ్ కమిటీలను రద్దు చేసి, ఆ అధికారాలను కలెక్టర్లకు అప్పగించింది. అసైన్డ్ భూములు ఆక్రమించబడిన భూమి యజమానులకు మరియు ప్రస్తుతం ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి. పేదలు ఉంటే, ఆ భూమిని వారికి ఇవ్వడం గురించి ఆలోచించాలని ప్రభుత్వం సూచించింది. కొన్ని కారణాల వల్ల, దానిని అమలు చేయడం సాధ్యం కాలేదు.

భూములపై పూర్తి హక్కులు కల్పించాలి

అసైన్డ్ భూములపై హక్కులు కల్పించాలి. వివిధ రాష్ట్రాల్లో హక్కులు కల్పిస్తున్న విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలి. రాష్ట్రంలో, పేదలకు అసైన్డ్ భూములను లావని పట్టా, డి ఫారం పట్టా, డికెటి పట్టా, ఎగ్రగీత పట్టా, పోరంబోకు పట్టా ఇచ్చారు.సుమారు 15 లక్షల రైతు కుటుంబాలు ఇప్పటికీ అభద్రతా భావంతో తమ జీవితాలను సాగు చేసుకుంటున్నాయి. వారిలో ఎక్కువ మంది దళితులు, గిరిజనులు మరియు వెనుకబడిన కులాలకు చెందినవారు. ఈ విషయంలో, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్ మరియు యుపి రాష్ట్రాలలో అందించబడుతున్నట్లుగా పూర్తి హక్కులను అందించాలి.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సత్యమేవ జయతే -సంగారెడ్డి కౌలంపేట్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి వారి 17వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు

ాలంపేట్ గ్రామ పెద్దలు కార్యక్రమ నిర్వాహకులు గోశిక అనసూయ వెంకటేశం, గోషిక ఉజ్వల రాజశేఖర్ ,గోశిక లయ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ సందర్భంగా శ్రీవారి కల్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి... వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. నిర్వాహకులు ఎమ్మెల్యేను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు... లివెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ు ఎమ్మెల్యే కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి, చిక్కుల మల్లేశం, డాక్టర్ శ్రీహరి, శంకర్ గౌడ్, జలంధర్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు , మహిళలు పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య అంబులెన్స్ సిబ్బంది మరియు పారవీట్ హెల్పర్ పైలట్ కు 6 నెలలుగా అందని జీతాలు

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య అంబులెన్స్ సిబ్బంది మరియు పారవీట్ హెల్పర్ పైలట్ కు 6 నెలలుగా అందని జీతాలు**

**-సకాలంలో జీతాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పశువైద్య అంబులెన్స్ సిబ్బంది.**

**-సుమారు 4 నెలలుగా అందని జీతాలు**

**-జీతాలు అందక అప్పుల పాలు అవుతున్న మనీ, కుటుంబ పరిస్థితి దీనంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సత్యమేవ జయతే తో తమ బాధలు చెప్పుకున్నా 1962 అంబులెన్స్ సిబ్బంది**






సత్యమేవ జయతే- తెలంగాణ

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తున్నటువంటి పశువైద్య సిబ్బంది గత నాలుగు నుంచి మూడు నెలలుగా జీతాలు అందాకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారు ఆర్థిక పరిస్థితి బాలేక బయట అప్పులు తీసుకువచ్చి తమ కుటుంబ సంసారాలు నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా తీసుకున్న అప్పులకు వడ్డీలు ఎక్కువ ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కాలం వెల్లదీస్తున్నామని మంగళవారం సత్యమేవ జయతే తెలుగు దినపత్రికతో తమ బాధను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒక 1062 అంబులెన్స్ చొప్పున మూగజీవాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. కానీ సకాలంలో జీతాలు అందకపోవడంతో తమ కుటుంబంలో పిల్లలకు జ్వరాలు వచ్చిన వైరల్ ఫీవర్లు వచ్చిన టైఫాయిడ్ వచ్చిన ఆసుపత్రికి చూయించుకునే అందుకు కూడా డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వెల్లడించారు. తమ పిల్లల స్కూల్ ఫీజులు కట్టాలంటే కూడా చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ1062 అంబులెన్స్ లో ఒక వెటర్నరీ డాక్టర్, ఒక పైలెట్ ఒక అటెండర్ తో పాటు మరొకరు విధులు నిర్వహిస్తుంటారు. తాము గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటామని చెప్పారు. గత 4 నెలలుగా తమకు సకాలంలో వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల్లో నెల నెల నిత్యావసర సరుకులు కొనడానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నామని, జీతాలు సమయానికి రాక గోల్డ్ లోన్ తీసుకుని డ్యూటీలు చేశామని, ఇప్పుడు కాస్త ఆ గోల్డ్ లోను వడ్డీలు కూడా ఎక్కువయ్యి గోల్డ్ లోన్ సంస్థల నుంచి లెటర్లు ఇంటికి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ పైన దయ తలచి తమ వృత్తిని గౌరవించి తమ సమస్యలను అర్థం చేసుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి 1962 అంబులెన్స్ వైద్య సిబ్బందికి వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను వెంటనే ఇచ్చి నెల నెల సమయానికి జీతాలు చెల్లించాలని ఈ సందర్భంగా వారు సత్యమేవ జయతే తెలుగు దినపత్రికతో తమ గోడును వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్రంలోని రెడ్డి సామాజిక వర్గ బంధువులకు, సోదరులకు నా విజ్ఞప్తి

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



సత్యమేవ జయతే -తెలంగాణ1) కాంగ్రెస్ పార్టీలోని ఇతర కులాలకు చెందిన కొంతమంది నాయకులు
ఇటీవల రెడ్డి సామాజిక వర్గం పైన చేసిన విమర్శల్ని తప్పుగా తీసుకోకండి. 2) కాంగ్రెస్ పార్టీలో నాయకులకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పే హక్కు ఉంటుంది. అటువంటి స్వేచ్ఛ కూడా ఉంటుంది.
3) రెడ్డి సామాజిక వర్గం పైన ఇతర కులాలకు చెందిన కొందరు చేసిన వ్యాఖ్యలను మన తోటి సోదరులు చేసిన వ్యాఖ్యలు గానే భావించండి. కాంగ్రెస్ పార్టీపైన చేసిన ఈ వ్యాఖ్యల పట్ల అన్యథా భావించకండి. 4) రెడ్డి సామాజిక వర్గం తెలంగాణ ప్రాంతంలో గ్రామాల్లో అన్ని కులాలు, మతాలకు సంబంధించిన వాళ్ళతో సఖ్యంగా, స్నేహంగా కలిసి మెలిసి జీవనం సాగించే సామాజిక వర్గం ఇది పూర్వం నుంచి వస్తున్న ఒక సాంప్రదాయం.
5) గ్రామాల్లో ఆయా వర్గాలకు సంబంధించిన వాళ్లకు ఎటువంటి సమస్య వచ్చినా ఎటువంటి కష్టం వచ్చినా వారితో కలిసి వారి సమస్యలు వారి కష్టాలు తీర్చడం కోసం పనిచేసిన సామాజిక వర్గం రెడ్డి సామాజిక వర్గం.

6) అందుకే ఇన్ని సంవత్సరాలుగా ఆ సామాజిక వర్గం పట్ల ప్రజలు ఇంత ప్రేమ, ఆప్యాయతను చూపిస్తున్నారు

7) కొంతమంది చేసిన వ్యాఖ్యలకు బాధపడి, వారిని తప్పుగా అనుకోని కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేక భావన కలిగి ఉండవలసిన అవసరం లేదు.

8) కాంగ్రెస్ పార్టీలోకి మధ్యలో వచ్చిన కొంతమంది ఇతర కులాలకు సంబంధించిన నాయకులు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కానీ ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న ఇతర కులాలకు సంబంధించిన కొంతమంది నాయకులు, ఇటీవల మాట్లాడిన మాటలు మాత్రం కేవలం ఎమోషనల్ గా మాట్లాడిన మాటలే తప్పా, మన సామాజిక వర్గం పైన వ్యతిరేకతతోనో, ఇంకోరకంగానో మాట్లాడిన మాటలు కాదు అని గుర్తించండి.
9) రెడ్డి సామాజిక వర్గం ప్రస్తుతం తెలంగాణలో నాయకత్వ స్థానంలో ఉంది. ఈ సామాజిక వర్గానికి సంబంధించిన వారంతా పెద్ద మనసుతో ఉండాలి ఓపిగ్గా ఉండాలి..
టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

# రిమ్స్ ఆసుపత్రి లో సదరం క్యాంప్ ఏర్పాటుకు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



సత్యమేవ జయతే -అదిలాబాద్మంగళవారం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి సదరం క్యాంపు నూతన భవనం లో ఏర్పాటు చేయుటకు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా అంగవైకల్యం కలిగిన వారిని పరీక్షించడం జరుగుతుందని, ఇప్పటి వరకు కొన్ని రకాల వాటిని పరీక్షించడం జరిగిందనీ, భవిష్యత్తులో 21 రకాల అంగవైకల్యం గల వారిని గుర్తించే అవకాశం ఉందని, అందులో ఆర్థో, ఈ ఎన్ టి మానసిక న్యూరోలజిస్ట్, తదితర వాటిని గుర్తించే అవకాశం ఉందని, ఇదివరకు స్లాట్ బుక్ నిర్వహించడం జరిగిందనీ, ఇప్పుడు యు డి ఐ డిఅప్రూవల్ అయిన తరువాత ఎక్కువ మందికి సదరం క్యాంపులో నిర్ధారణ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని రకాల పరీక్షలకు రిమ్స్ ఆసుపత్రిలో అనుకూలంగా ఉందని తెలిపారు . ఈ సందర్భంగా కొత్త భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇందులోనే సదరం క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్, డి ఆర్ డి ఓ రవీందర్, ఏ సి డి పి ఓ మిల్కా, తదితరులు ఉన్నారు.

# రామేశ్వరంలో మద్యం మాంసం గుట్కా విక్రయాలకు "హైకోర్టు చెక్"

**-పవిత్ర స్థలంలో వీటిని విక్రయించరాదు అంటూ హైకోర్టు ఆదేశాలు**

**-పోలీసు, ఎక్సైజ్ శాఖలకు ఉత్తర్వులు జారీ**

**శివరాత్రి పర్వదినాన భక్తులకు శుభవార్త**



సత్యమేవ జయతే -రామేశ్వరంపవిత్రమైన రామేశ్వరం దేవాలయ పరిసరాలలో భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా మద్యం మాంసం గుట్కా విక్రయాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపట్ల హైకోర్టు కొరడా జలిపించింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం రామేశ్వరం దేవాలయం జాతర సందర్భంగా శివరాత్రి తదితర వేడుకలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలతో మద్యం మాంసం గుట్కా తదితర నిషేధిత పదార్థాలను విక్రయిస్తున్నారని రాయికల్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి తదితరులు హైకోర్టును ఆశ్రయించారు. రెడ్ పిటిషన్ నెంబర్ 5461/2025 ద్వారా హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయమూర్తి నాగేష్ భీమపాక మంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు. సంబంధిత ఎక్సైజ్ పోలీసు శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని రామేశ్వరం దేవాలయ పరిధిలోని దేవదాయ శాఖకు సంబంధించిన ఎండోమెంట్ స్థలాలు సర్వేనెంబర్లు 33, 36, 37, 38లలో 75 ఎకరాలలో స్థలం విస్తరించి ఉందని ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా ఆర్ సత్తయ్య, ఆశన్న గౌడ్, అంతయ్య, సేవ్య, శంకర్ నాయక్, రాములు తదితరులకు కూడా ఇందులో వీరికి సంబంధించి కూడా ఉత్తర్వులలో ఆదేశాలు ఇస్తూ పేర్కొన్నారు. మహాశివరాత్రి కి ముందు రోజు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పిటిషనర్ రాయికల్ మోహన్ రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా హైకోర్టు ఉత్తర్వులను అందరూ పాటించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు..

# మార్చి 1న లక్ష రేషన్ కార్డులు.. ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు.




సత్యమేవ జయతే- తెలంగాణహైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిబ్యూషన్ మార్చి 8 తర్వాత మిగతా ప్రాంతాల్లో పంపిణీ!హైదరాబాద్: ఒక్క రోజే లక్ష రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

మార్చి 1వ తేదీన వీటిని పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న జిల్లాల్లో వీటిని పంపిణీ చేయడం లేదు. ఆ రోజు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుంది. ఒకే రోజు లక్ష రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మిగతా జిల్లాల్లో మార్చి 8న అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

తెలంగాణలో సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా.. 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. సుమారు 6 లక్షల వరకు కొత్త కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాల్లో 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

కొత్తగా రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్కర్నూల్లో 15 వేలు, గద్వాల, మహబూబ్నగర్ జిల్లాల్లో 13 వేల చొప్పున, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి, వనపర్తి జిల్లాల్లో 6 వేల చొప్పున, హైదరాబాద్లో 285 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

# స్కూల్స్ లో తెలుగు తప్పనిసరి.. తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఉత్తర్వులు..!!



సత్యమేవ జయతే- తెలంగాణ
రోజు రోజుకి తెలుగు భాషను మాట్లాడేవాళ్లు తగ్గిపోతున్నారు. తెలుగు నేర్చుకోవాలని ఆసక్తి కూడా విద్యార్థులలో కనిపించడం లేదు. తెలుగు వాళ్ళుగా పుట్టిన ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడవలసిన అవసరం ఉన్నచోట తెలుగు రానట్టుగా ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న తీరు తెలుగు వాళ్ళ మనుగడను ప్రశ్నిస్తోంది.
తెలుగు భాష విషయంలో తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలోనే తెలుగు రానివాళ్ళు, తెలుగులో మాట్లాడలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. కనీసం బస్సు మీద రాసిన ఊరిపేరు కూడా చదవలేని దారుణమైన పరిస్థితిలో కొందరు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెలుగు భాష విషయంలో ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సి బి ఎస్ సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తొమ్మిదవ తరగతి వారికి 2025 2026 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచనలు కూడా చేసింది.
అమలుకు నిర్ణయం
పదో తరగతికి 2026 - 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులలో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం.
ఇక ఈ నిర్ణయంతో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తెలుగు చదవాలని చెప్పడంతో తెలుగు భాషకు కొంత జవసత్వాలు వచ్చే అవకాశం ఉందని తెలుగు పండితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు
ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరుగుతాయ్. అంతేకాదు తెలుగు భాషను చదువుకున్న వారికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పాఠశాలలలో తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తెలుగు భాషకు పట్టం కట్టడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నేటితో మహా కుంభమేళా ముగింపు



సత్యమేవ జయతే- ప్రయాగ్ రాజ్144 ఏళ్ల తర్వాత వచ్చిన మహా కుంభమేళా రేపటితో ముగియనుంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటివరకు త్రివేణీ సంగమంలో 60 కోట్ల మందికి పైగా పుణ్యస్నానం చేశారు.
అంటే దేశ జనాభాలో ప్రతి ఐదుగురిలో ముగ్గురు ఈ మహా కుంభమేళాలో పాల్గొన్నట్టే.
ప్రధాని మోదీతో పాటు రాజకీయ, సినీ, క్రీడా రంగాల ప్రముఖులు, దేశవ్యాప్తంగా మరియు విదేశాల నుంచి భక్తులు ఈ మహోత్సవానికి తరలివచ్చారు..

సత్యమేవ జయతే



# రోబోల యుగానికి కెరియర్ రోడ్!

**అత్యాధునిక సాంకేతికతలు దూసుకొస్తూ వివిధ రంగాల్లో పెనుమార్పులు తెస్తున్నాయి. ఉద్యోగాల తీరుతెన్నులను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిణామం మున్ముందు ఇంకా వేగవంతమవుతుంది. అందుకే సంప్రదాయ పంథాలో కెరియర్ ప్రణాళిక చేద్దామంటే ఇప్పుడు ఏమాత్రం సరిపోదు. నవతరం విద్యార్థులు తాము ఎదుర్కొనబోయే సవాళ్లకు దీటుగా తయారవ్వాలి. అందుకే భవిష్యత్ సామర్థ్యాలు నేర్చుకుంటూ.. వాటికి సానపెట్టుకునేలా కెరియర్ ఎంపిక ఉండాలి!**







ఒక అభ్యర్థిని ఉద్యోగానికి ఎంపిక చేయాలంటే పరీక్షలు పెట్టి, మార్కుల లెక్కలు కట్టి, ఇంటర్వ్యూకి పిలిచి నఖశిఖ పర్యంతం పరిశీలిస్తారు. పరిజ్ఞానాన్ని తెలుసుకోడానికి పలు ప్రశ్నలు వేస్తారు. భవిష్యత్తులో సెలక్షన్లు అలాంటి సంప్రదాయ పద్ధతుల్లో ఉండవు. రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర టెక్నాలజీల సాయంతో వ్యక్తి ప్రజ్ఞను వేగంగా అంచనా వేస్తారు. అంతర్జాలంలో అనంతంగా అందుబాటులో ఉన్న సమాచారంలో అవసరమైనదాన్ని తీసుకొని ఉపయోగించుకోగలిగిన సామర్థ్యాలను లెక్కగడతారు. సమాచార నిల్వ, ప్రాసెసింగ్‌ల్లో యంత్రాలను దాటి మనిషి నిలబడలేడు. కానీ సృజనాత్మకంగా, మానవీయ కోణంలో ఆలోచించగలిగిన తీరు మాత్రం మనిషికే సొంతం. రాబోయే తరాలు అలాంటి నైపుణ్యాలను నేర్చుకుంటేనే అవకాశాలను అందుకోగలుగుతాయి. నిజానికి రానున్న కాలంలో చదువులు, ఉద్యోగాల రూపమే మారిపోబోతోంది. ఇప్పుడున్న వాటిల్లో 75 శాతం వరకూ మాయమైపోతాయి. కొత్త కొత్త పేర్లతో ఎన్నో కోర్సులు, ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. ఏం వస్తాయో, ఎలా వస్తాయో తెలియని వాటికి ఎలా సిద్ధం కావాలి? ఈ ప్రశ్నకు సమాధానమే ఇంటర్ డిసిప్లినరీ విధానం. అంటే పరస్పరాధారితంగా ఉన్న ఒకటి కంటే ఎక్కువ విజ్ఞాన శాఖల్లో సామర్థ్యాన్ని సంపాదించడం. దీనికి ఆదరణ పెరుగుతోంది. కాబట్టి, దీనికి తగ్గట్టుగా కెరియర్ ప్లానింగ్ ఉండాలి. అలాగే నేటి పోటీ ప్రపంచంలో పిల్లలు రాణించాలన్నా, భవిష్యత్తులో చక్కటి కొలువులో స్థిరపడాలన్నా చిన్నప్పటి నుంచే వారికి కొన్ని నైపుణ్యాలు, సామర్థ్యాలను నేర్పించాలి.

### పిల్లలకు నేర్పించాల్సిన నైపుణ్యాలు

పరిశీలన (అబ్జర్వేషన్): పిల్లలకు పరిశీలనా శక్తి పెరిగేలా చేయాలి. ఇంట్లో ఉన్నా, పార్కుకు లేదా ఏదైనా కొత్త ప్రాంతానికి తీసుకెళ్లినా వాళ్లను అక్కడున్న పరిసరాలను జాగ్రత్తగా గమనించమనాలి. దాన్నుంచి వాళ్లేం గ్రహించారో చెప్పమనాలి. అప్పుడప్పుడూ వారితో చర్చించాలి. పిల్లలు పాఠశాల వెలుపల, బయట రెండుచోట్లా తమ పరిశీలనా శక్తిని పెంపొందించుకునేలా చూడాలి.

వినగలిగే నేర్పు (లిసనింగ్): ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా విని, అర్థం చేసుకుని తమకు కావాల్సిన విధంగా పిల్లలు ఉపయోగించుకోగలగాలి. చాలామంది పూర్తిగా వినకముందే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది సరికాదు. పిల్లలకు ఈ స్కిల్స్ అలవడాలంటే కథలు చెబుతూ, మధ్యలో వాళ్లను ప్రశ్నించాలి. తద్వారా చెప్పింది వాళ్లు వింటున్నారా? ఏం అర్థం చేసుకున్నారు లాంటివి తెలుస్తాయి. చదవడం (రీడింగ్): పాఠ్య పుస్తకాలే కాకుండా, పాఠ్యేతర పుస్తకాలు చదివేలా పిల్లలను ప్రోత్సహించాలి. ఇది వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి జరగాలి. ప్రాథమిక స్థాయిలో ఉంటే కథల పుస్తకాలు, హైస్కూల్ స్థాయి విద్యార్థులైతే సైన్స్ ఫిక్షన్ లేదా సోషల్ స్టడీస్‌కు సంబంధించిన జనరల్ పుస్తకాలు, వాళ్ల ఆసక్తిని బట్టి చదివేలా చూడాలి. ఇలా చదవడం వల్ల అవగాహనా శక్తి, భాషపై పట్టు పెరుగుతాయి.

రాయడం (రైటింగ్): రాయడం అంటే భావ వ్యక్తీకరణ. భావాన్ని అవతలి వారికి అర్థమయ్యేలా చెప్పగలగాలి. అందుకు రాయడం ఒక మార్గం. కాబట్టి పిల్లల్లో రిన్ స్కిల్స్ పెంపొందించాలి. వివిధ వ్యాస రచన, ఇతర పోటీల్లో పాల్గొనేలా చేయాలి. వ్యక్తపరిచే సామర్థ్యాన్ని వృద్ధి చేసుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాయం చేయాలి.

ఏకాగ్రత (కాన్సన్‌ట్రేషన్): పని ఏదైనా దాన్ని ఏకాగ్రతతో చేయడం పిల్లలకు అలవాటు చేయాలి. ఉదాహరణకు అన్నం తింటుంటే ఆ రుచిని ఆస్వాదించాలి. తరగతిలో టీచర్ పాఠం చెబుతున్నట్లయితే శ్రద్ధగా వినాలి. అర్థం చేసుకోవాలి. ఏవైనా సందేహాలు వస్తే ఉపాధ్యాయుడిని అడిగి నివృత్తి చేసుకోవాలి.

అవగాహన (కాంప్రహెన్షన్): ఏదైనా చదివినప్పుడు/ విన్నప్పుడు/ చూసినప్పుడు పిల్లలు దానిపై సొంత అవగాహన ఏర్పరచు కోగలగాలి.

### ఉద్యోగసాధనలో ఇది చాలా అవసరం.

విశ్లేషణ (అనలిటికల్): పిల్లలకు విశ్లేషణా సామర్థ్యాలు (అనలిటికల్ స్కిల్స్) కూడా ఉండాలి. చదివిన విషయాన్ని వివిధ కోణాల్లో ఎలా ఆలోచించి, విశ్లేషించుకోవాలో నేర్పించాలి.

అనువర్తన (అప్లికేషన్): ఏ అంశాన్నయినా నేర్చుకోవడం ఒక్కటే కాదు. దాన్ని ఉపయోగించి చుట్టూ ఉన్న సమస్యలకు పరిష్కారం కనుక్కోగలగాలి.దీన్ని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెంపొందించాలి.

### రేపటికి దీటుగా రాణించాలంటే!

రాబోతున్న రోబోటిక్ విప్లవాన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లలకు అలవర్చాల్సిన కొన్ని ఫ్యూచరిస్టిక్ (భవిష్యత్) సామర్థ్యాలున్నాయి. లైఫ్ స్కిల్స్‌లో భాగంగా ఇప్పటికి ఉన్నవాటితోపాటు కొత్తగా కొన్నింటిని నేర్పించాలి.

విమర్శనాత్మకంగా ఆలోచించడం (క్రిటికల్ థింకింగ్): శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం కారణంగా సామాజిక మాధ్యమాల్లో అధిక సమాచారం పోగవుతోంది. అందులో ఏది ఎంచుకోవాలి? ఎంత తీసుకోవాలి, పరిణామాలేంటి అని విమర్శనాత్మకంగా ఆలోచించగల సామర్థ్యం పిల్లలకు ఉండాలి. కేవలం పాఠాల పరిజ్ఞానానికి పరిమితం కాకూడదు. ప్రశ్నించే తత్వాన్ని పిల్లలకు అలవాటు చేయాలి. దాని వల్ల విమర్శనాత్మకంగా ఆలోచించగలిగే సామర్థ్యం వారిలో పెరుగుతుంది.

సామాజిక ప్రజ్ఞ (సోషల్ ఇంటలిజెన్స్): చుట్టూ ఉన్న వ్యక్తుల ఆలోచనలను, హావభావాలను పిల్లలు సరిగా అర్థం చేసుకునేలా చూడాలి. ఇంటర్నెట్ వాడకం విస్తృతమైన నేటి పరిస్థితుల్లో అవతలి వ్యక్తిని చూడకపోయినా వారు పంపిన సమాచారాన్ని బట్టి అవగాహన ఏర్పరచుకోగలగాలి. వారి మన్నన, విశ్వాసం పొందాలి. అప్పుడే వ్యక్తులతో దృఢమైన బంధాలు ఏర్పడతాయి. ఇలాంటి సామాజిక ప్రజ్ఞను పిల్లల్లో ఎలా పెంపొందించాలంటే – పిల్లలకు చిన్నప్పటి నుంచి కథలు చెప్పాలి. అందులోని పాత్రల ఆలోచనలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకునే అవకాశం కల్పించాలి. అలాగే ఇంటికి బంధువులు, స్నేహితులు రాగానే పిల్లలను లోపలికి పొమ్మనడం, పుస్తకం చదువుకోమనడం సరికాదు. నలుగురితో కలవనివ్వాలి. అవతలి వ్యక్తిని ఆకట్టుకోవడం, విశ్వాసాన్ని పొందడం వంటి సామాజిక ప్రజ్ఞలను పిల్లల్లో పటిష్ఠం చేయాలి.

మిశ్రమ సంస్కృతీ సామర్థ్యం (క్రాస్ కల్చరల్ కాంపిటెన్సీ): ప్రపంచీకరణ నేపథ్యంలో నిత్యం విభిన్న దేశాలు/ ప్రాంతాలు, సంస్కృతుల నుంచి వచ్చిన వ్యక్తులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. సహోద్యోగుల సంస్కృతిని సరిగా అర్థం చేసుకోగలగాలి. అప్పుడే వారు బహుళ సంస్కృతుల్లో ఇమడగలుగుతారు. పిల్లలను ప్రాంత, కుల, మత, వర్గ భేదాలకు దూరంగా ఉంచాలి. సంకుచితమైన భావాలను వారిపై రుద్దకూడదు. తమ సంస్కృతి, భాషలను అభిమానిస్తూనే అవతలి వ్యక్తులతో సామరస్యంగా వ్యవహరించే సామర్థ్యాన్ని పిల్లల్లో పెంపొందించాలి.

బహుళ సబ్జెక్టుల పరిజ్ఞానం (ట్రాన్స్‌డిసిప్లినారిటీ): ఈ పోటీ ప్రపంచంలో పిల్లలకు అనేక డిసిప్లిన్స్ తెలిసి ఉండాల్సిందే.

అన్ని సబ్జెక్టులపై కనీస పరిజ్ఞానం ఉండాలి. సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి ట్రాన్స్‌డిసిప్లినారిటీ అవసరం. అంటే పిల్లల్లో ఇచ్చిన విషయాన్ని విశ్లేషించుకోవడం తెలిస్తేనే ఒక సబ్జెక్ట్‌కి మరొక సబ్జెక్ట్‌కి అనుసంధానం ఏమిటో వాళ్లకు అర్థమవుతుంది.

సహానుభూతి (ఎంపతీ): అవతలి వ్యక్తుల స్థానంలో తమను ఊహించుకుని, వారి ఆలోచనలను అర్థం చేసుకోగలిగే సామర్థ్యం పిల్లలకు ఉండాలి. మనుషుల మధ్య సంబంధాలు పటిష్ఠంగా ఉండాలంటే సహానుభూతి చాలా అవసరం. వీలున్నప్పుడు వారిని అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు తీసుకు వెళ్లాలి. సమాజంలో రకరకాల అవసరాలు/ సమస్యలు ఉన్న పిల్లలు/ వ్యక్తులు ఉంటారు. పిల్లలను వాళ్ల వయసుకు తగినట్లు ఆయా ప్రాంతాలకు తీసుకువెళ్తే అక్కడి వ్యక్తుల కోణంలో వారిని అర్థం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. పరిస్థితులకు అనుగుణంగా మారడం (మెంటల్ ఎలాస్టిసిటీ): మార్పులకు అనుగుణంగా మారి మసలగల సామర్థ్యాన్ని పిల్లల్లో పెంచాలి. దాన్నే ఎడాప్టబిలిటీ అంటారు. అంటే పరిస్థితుల ప్రకారం సర్దుకుపోవడం. దీనికి మానసికంగా సిద్ధం కావడాన్ని మెంటల్ ఎలాస్టిసిటీ అంటారు. ఉదాహరణకు స్కూల్లో పిల్లల సెక్షన్ మారిస్తే తమ స్నేహితులు దూరమవుతారని బాధపడతారు. కానీ కొత్త సెక్షన్‌లో కొత్త స్నేహితులు ఏర్పడతారనే ఆలోచన కలిగించాలి. మార్పు ఎంత అనివార్యమో, దాన్ని ఎలా ఆహ్వానించాలో, అందులోని మంచిని ఎలా అంగీకరించాలో, చెడు ఉంటే ఎలా దూరం పెట్టాలో పిల్లలకు నేర్పించాలి.

సంక్లిష్ట సమస్యల పరిష్కారం (కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్): సంక్లిష్టమైన సమస్యలు వచ్చినప్పుడు విభిన్నంగా ఆలోచించటం అవసరం. వినూత్న పరిష్కారాలను కనుక్కోగలిగిన లేటరల్ థింకింగ్ పిల్లల్లో పెంపొందించాలి.

# మౌఖిక విజయానికి ముందస్తు వ్యూహం! నైపుణ్యా



**మార్కుల్లో మనమే టాప్ మౌఖికం (ఇంటర్వ్యూ) మనకు లెక్కే లేదు అంటూ తల ఎగరేస్తే మొదటికే మోసం వచ్చేస్తుంది. ఇంటర్వ్యూ తలరాతలను తారుమారు చేసేస్తుంది. అడుగు దూరం వరకు వచ్చిన ఆఫర్ లెటర్‌ను అందుకుండా చేసేస్తుంది. అప్పటికప్పుడు జవాబులు అవే వస్తాయనే అతి విశ్వాసానికిపోతే అనర్థం తప్పదు. సబ్జెక్టు ఒకసారి చూసుకుంటే సరిపోతుందనే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే నష్టం ఖాయం. అందుకే ఇంటర్వ్యూ బోర్డును ఆకట్టుకోవాలంటే సబ్జెక్టుతోపాటు ఆయా సంస్థల గురించి తెలుసుకోవాలి. మన గురించి మనం మార్కెట్ చేసుకోవడం నేర్చుకోవాలి.**

ఇంజినీరింగ్ కళాశాలల్లో మొదలైన క్యాంపస్ రిక్రూట్‌మెంట్లకు హాజరయ్యే అభ్యర్థులు, ప్రైవేటు కంపెనీల్లో హెచ్‌ఆర్ రౌండ్‌ను ఎదుర్కొనేవారు ఈ అదనపు సన్నద్ధతను అనుసరిస్తే విజయం వారి వెంటే వస్తుంది.

ఏసంస్థ అయినా అభ్యర్థి గురించి నేరుగా తెలుసుకోవడానికే ఇంటర్వ్యూ నిర్వహిస్తుంది. సంస్థ అవసరాలకు అభ్యర్థి సరిపోతాడా లేదా అని తెలుసుకోవడమే ప్రధాన లక్ష్యం. కాబట్టి, వేసుకునే దుస్తులు, సాధారణంగా అడిగే ప్రశ్నలకు జవాబులు సిద్ధం చేసుకున్నంతమాత్రాన సరిపోదు. సంస్థ గురించీ, చేరబోయే స్థానం గురించీ తెలుసుకోవాలి.

అభ్యర్థి వివరాలూ, పరిజ్ఞానం సంస్థకు అవసరం కానీ, సంస్థ వివరాలు అభ్యర్థికి ఎందుకు అవసరమవుతాయి? ఈ సందేహం చాలామందిలో ఉంటుంది. కానీ, కంపెనీ విధానం, ఎంపిక చేసుకునేవారిలో ఏం చూస్తుంది వంటి విషయాలను తెలుసుకోవటం వల్ల స్పష్టత వస్తుంది. ఈ పరిశోధన గానీ, అవగాహన గానీ... సంస్థ అభ్యర్థిలో కోరుకునే అంశాలు తెలుసుకోవడానికీ, అభ్యర్థి తాను సంస్థలో ఇమడగలడో లేదో అర్థం చేసుకోవడానికే కాదు.. మిగతావారితో పోల్చినపుడు ముందంజలో ఉండటానికీ తోడ్పడుతుంది.

ఇంటర్వ్యూ సమయంలో హెచ్‌ఆర్ అధికారి సందేహాలుంటే అడగమని అభ్యర్థిని అడుగుతుంటారు. అభ్యర్థికి సంస్థ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తీ, ఉత్సుకతా ఎంతవరకూ ఉన్నాయో తెలుసుకోవడమే ఈ ప్రశ్న వెనుక ఉద్దేశం. సంస్థ గురించిన కనీస అవగాహన ఉన్నప్పుడే వేటిని అడగాలో, అడగొచ్చో తెలుస్తుంది. ఇంతకీ ఇంటర్వ్యూకు వెళ్లేముందు ఏ విషయాల గురించి కనీసంగా తెలుసుకోవాలంటే..

### సంస్థ ఏం చేస్తుంది?

ఇది తెలిసిన విషయమేగా అనిపిస్తుంది. ఉదాహరణకు ఒక సాఫ్ట్‌వేర్ సంస్థకు దరఖాస్తు చేసుకున్నారు అనుకుందాం. సాఫ్ట్‌వేర్ అంటే ఒక్క ప్రోగ్రామింగే ఉండదు కదా! కాబట్టి, ఆ సంస్థ దేనిపై పనిచేస్తుందో, ఏ సేవలు అందిస్తుందో క్షుణ్ణంగా తెలుసుకునుండాలి. హైరింగ్ మేనేజర్లు చాలావరకూ.. సంస్థ గురించి ఏం తెలుసో చెప్పమని అడుగుతుంటారు. దాని ఉద్దేశం అభ్యర్థి ఆసక్తి, పరిశ్రమపై అతనికున్న పరిజ్ఞానాన్ని తెలుసుకోవడమే! ఈ ప్రశ్నకు సరైన సమాధానం లేకపోతే.. 'సంస్థ గురించి పట్టించుకునే ఉద్దేశం లేదు.. ఉద్యోగ సాధనే అభ్యర్థి ఏకైక లక్ష్యం' అనే దురభిప్రాయం ఏర్పడుతుంది.

### ఉద్యోగ బాధ్యతలేంటి?

దరఖాస్తు చేసే స్థానానికి సంబంధించిన సమాచారాన్నంతా ఇంటర్వ్యూకు ముందే తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇలా చేయడం ద్వారా ఏయే అంశాలపై సిద్ధమవ్వాలో తెలుస్తుంది. అలాగే సంబంధిత స్థానానికి మీరే ఎలా తగినవారో మెరుగ్గా వివరించడానికి వీలూ ఉంటుంది.

### వినియోగదారులెవరు?

ఒక సంస్థనూ, దాని శక్తిసామర్థ్యాలనూ దాని వినియోగదారులను బట్టి అంచనా వేయొచ్చు. సంస్థ ఏ ప్రొడక్ట్‌లను, సర్వీస్‌లను అందిస్తోందో తెలుసుకోవాలి. సంస్థ వినియోగదారులనూ, వారి అవసరాలనూ అర్థం చేసుకోగలరన్న అభిప్రాయాన్ని కలుగజేయగలగాలి. అప్పుడే పరిజ్ఞానమున్న ఉత్సాహవంతుడైన అభ్యర్థిగా ఇంటర్వ్యూ అధికారి మిమ్మల్ని పరిగణిస్తారు. చాలా సంస్థలు తమ వినియోగదారుల్లో ప్రముఖమైన వారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచుతుంది. ఆ సమాచారం సన్నద్ధతకు పనికొస్తుంది.

### గమనించాల్సినవేంటి?

చాలావరకూ ఇంటర్వ్యూ అధికారులు అభ్యర్థులకు తమ సంస్థ గురించిన ప్రాథమిక సమాచారం తెలిసుండాలని భావిస్తుంటారు. మీరు దానికి అదనంగా పరిశ్రమలో వస్తున్న కొత్త ధోరణుల గురించి కూడా తెలుసుకుని ఉంటే మంచిది. కంపెనీ ఇప్పుడు ఏ స్థానంలో ఉంది, కొత్తగా ఏ మార్పులను చేపట్టబోతోందన్నవాటిపై అవగాహన తెచ్చుకోండి. ఉదాహరణకు– సంస్థ ఏదైనా కొత్త ప్రొడక్ట్‌ను/ సర్వీసులను ప్రవేశపెట్టబోతోందా? వాటికి ఏదైనా గుర్తింపు/ అవార్డులు వచ్చాయా? వంటివి తెలుసుకోవాలి.

### లీడర్లు ఎవరు?

సంస్థ నాయకత్వ బృందంలో ఉన్న సభ్యుల గురించి తెలుసుకోవాలి. అంటే సంస్థలో పెద్ద స్థానాల్లో ఉండి, కీలకపాత్ర పోషించేవారి వివరాలను తెలుసుకోవాలి. మేనేజర్లు, డిపార్ట్‌మెంట్ డైరెక్టర్లు, సీఈఓ.. ఇలా వారి గురించి తెలుసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగాన్ని బట్టి ఒక్కోసారి వారిని ఇంటర్వ్యూలో కలిసే అవకాశమూ రావొచ్చు. ఇంటర్వ్యూ అధికారికి మీరు తగినంత సన్నద్ధమై వచ్చారని చెప్పడానికే కాదు.. సంస్థ విలువలు, సంస్కృతి గురించి తెలుసుకోవడానికీ ఈ సమాచారం పనికొస్తుంది. కేవలం సంస్థకు సంబంధించిన ఈ సమాచారంతోనే హెచ్‌ఆర్‌ను కొంతవరకూ ఆకట్టుకోవచ్చు.

### పరిశోధన ఎలా?

వెబ్‌సైట్లు: ప్రతి కంపెనీకీ తమకంటూ వెబ్‌సైట్ ఉంటోంది. దానిలో సంస్థకు సంబంధించిన పూర్తి సమాచారం ఉంటోంది. కంపెనీ చరిత్ర దగ్గర్నుంచి వారి ప్రొడక్ట్, సర్వీసులు, మేనేజ్‌మెంట్, చివరికి సంస్థ సంస్కృతి మొత్తం అక్కడే దొరుకుతుంది. సాధారణంగా ఈ సమాచారమంతా 'ఎబౌట్ అజ్'లో దొరుకుతుంది. అలాగే కార్పొరేట్ విలువలు, సంస్థ తమ గురించి చెప్పడానికి ఎక్కువగా ఉపయోగిస్తున్న పదాలను గమనించుకోవాలి.

సోషల్ మీడియా: సంస్థలకు సోషల్ మీడియా అకౌంట్లు ఉన్నాయేమో చూసుకోవాలి. వారికి సంబంధించిన ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్.. అన్ని ఖాతాలను చూడాలి. వాటిల్లో చేరొచ్చు కూడా. వినియోగదారులను ఆకర్షించేలా ఏయే పోస్టింగులు పెడుతున్నాయో గమనించడానికి ఇది సాయపడుతుంది.

సత్యమేవ జయతే



# కరెంటు కోతలు కర్షకులకు వేతలు

**కరెంటు కోతలు కర్షకులకు వేతలు**

**-కొండాపూర్ మండలంలో భారీగా కరెంటు కోతలు**

**-ఫోన్ చేసినా లిఫ్ట్ చేస్తలేరని రైతులు ఆగ్రహం**

**ఎమండలవిద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులను కోరుతున్న కొండాపూర్ రైతులు**



సత్యమేవ జయతే- కొండాపూర్ వేసవికాలం ప్రారంభం కాకముందే కొండాపూర్ మండలాన్ని కరెంటు కోతలు చుట్టూ ముదుతున్నాయి.ఒక గంటకు 10 నుండి 20 సార్లు కరెంటు పోవడం రావడం తో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వేసినటువంటి తమ పంట పొలాలకు నీళ్లు పెట్టడానికి చాలా ఇబ్బందులు అవుతున్నాయని మంచి సమయంలో కరెంటు పోవడంతో చేతికి వచ్చిన పంట కూడా ఎండిపోయే స్థితికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్మెన్ లకు ఫోన్ చేసి కరెంట్ ఎందుకు పోయింది అని అడిగిన గాని సమాధానం ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము కరెంట్ బిల్లు కట్టడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంటు కోతలు ఉండేవి కావని రేవంత్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు రావడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒక గంటలో 10 నుంచి 20 సార్లు కరెంటు పోతే పంట పొలానికి నీళు ఎలా పెట్టాలని వాళ్ళు ఆగ్రామ్ వ్యక్తం చేస్తున్నారు. ఏఈ కి ఫోన్ చేసినా నిత్యం ఫోన్ బిజీ వస్తుందని, మండల ఏఈ పై విద్యుత్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు దుకాణదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి వేసవికాలం ప్రారంభంలోనే ఈ విధంగా కరెంటు పోతే వేసవికాలం వస్తే ఇంకా కరెంటు ఏ విధంగా కోతలు ఉంటాయో అని భయపడుతున్నారు. అయ్యా విద్యుత్ అధికారులారా మా మండలంలో కరెంటు కోతలు లేకుండా చూడాలని లేకుంటే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకాలు ధర్నాలు చేస్తామని విద్యుత్ అధికారులను రైతులు పలువురు దుకాణదారులు బిజినెస్మాన్లు హెచ్చరించారు.

# వద్దయ్య పాలకులారా.. మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్...

**మా ప్రాంతం పచ్చని పల్లెల్లో కంపు యార్డ్ వద్దు...**

**ప్యారానగర్ డంప్ యార్డ్ ను ఎత్తివేయాలని**

**ఏకలవ్య సంఘం సభ్యులు నిరవధిక సమ్మె ...**




సత్యమేవ జయతే- గుమ్మడిదల వద్దయ్య పాలకులారా మా పచ్చని వ్యవసాయదారిత ప్రాంతంలో నల్లవల్లి పంచాయితీ ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ నిలిపివేయాలంటూ మంగళవారం 21వ రోజు నల్లవల్లి, గుమ్మడిదల గ్రామ ఏకలవ్య సంఘం సభ్యులు నిరవధిక సమ్మె చేస్తున్నారు సంఘ అధ్యక్షులు బదనపురం వినోద్ మాట్లాడుతూ... గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని లేని పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణాలను తొలగించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని ముట్టడిస్తామని హెచ్చరించారు నల్లవల్లి, ప్యారానగర్, గుమ్మడిదల, కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, తదితర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు సంబంధిత జిల్లా అధికారులు తప్పుడు నివేదికలు ఇవ్వడంతో ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని తప్పుడు నివేదికలు అందించిన రెవెన్యూ సంబంధిత అధికారులను విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత రైతుల మనోభావాలను పరిగణంలోకి తీసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను నిలిపివేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఏకలవ్య సంఘం సభ్యులు లక్ష్మయ్య, మైసయ్య, చంద్రయ్య, రాజు, లక్ష్మయ్య, ప్రవీణ్, బాలకృష్ణ, రాము, వీరే

# అంగన్వాడి టీచర్ లు మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలి.



సత్యమేవ జయతే-నర్సాపూర్ నర్సాపూర్ లో నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లతో ప్రాజెక్టు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డి డబ్ల్యు ఓ హైమావతి మేడంగారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి డబ్ల్యు ఓ మేడం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి మేడం ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల సూపర్వైజర్లు పాల్గొన్నారు. మరియు టీచర్లు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు కల్వకుంట్ల కవితక్క గారు ఆర్థిక సహాయం



సత్యమేవ జయతే-రెంజల్ నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కళ్యాపూర్ గ్రామ టిఆర్ఎస్ యువ నాయకులు పిల్లల ప్రవీణ్ మరియు గ్రామ పెద్దలు అందరు కలిసి మహాశివరాత్రి సందర్భంగా కళ్యాపూర్ శివాలయం లో జరిగే శివపార్వతుల కళ్యాణం మరియు శివరాత్రి ఉత్సవాల కోసం ఆర్థిక సహాయాన్ని నిజామాబాద్ ఏమ్మేల్సి కల్వకుంట్ల కవితక్క గారికి అడగగా అక్క గారు వేంటనే స్పందించి 50, 000/-(యాబై వేల) రూపాయలను ఈ రోజు నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో వారికి ఆందజేయడం జరిగింది. అందుకు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు కవితక్క గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు :ఎమ్మెల్యే చింత ప్రభాకర్




సత్యమేవ జయతే- సంగారెడ్డిసంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ...

శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారు. ... పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ఆకాంక్షించారు....

# రాయికోడ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే నిర్వహణ

**-బహుమతిలను ప్రధానం చేసిన ఎంఈఓ అంజయ్య**



సత్యమేవ జయతే- రాయికోడ్సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు పిల్లలచే సైన్స్ డే ను నిర్వహించడం జరిగింది. పిల్లల వినూత్న ఆలోచనలకు అనుగుణంగా వివిధ పరికరాలనను రూపొందించడం జరిగింది. వాళ్ళు రూపొందించిన ఉపకరణాలు అందరిని ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఇందులో ఉత్తమంగా రూపొందించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు(ఎంఈఓ)అంజయ్య ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖైరత్ ఆలీ,రజిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వినోద తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి



సత్యమేవ జయతే- సంగారెడ్డి ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో వరుస ఘటనలు జరగడం ఆందోళన కలిగించే విషయం మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత మండిపడ్డారు.

సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాది శివారు ప్రాంతాల్లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు కాకుండా పోలీసులు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డిలో జరిగిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. ఇంటి బయట ఆడుకుంటున్న 8 ఏళ్ల వయసు గల చిన్నారిని నిందితులు మద్యం మత్తులో లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. ఇదే ప్రాంతంలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆవరణంలో భర్త కళ్ల ముందే మహిళపై అత్యాచార ఘటన జరిగిందనీ ఇలాంటి వరుస ఘటన నేపథ్యంలో విద్యార్థినిలు, మహిళల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం సీసీ కెమెరాలతో నిఘా పెంచి పోలీసుల గస్తీ పెంచాలని ప్రజల్లో ఉన్న భయాందోళన తొలగించి విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

# భార్య భర్తల మెడపై కత్తి పెట్టి చోరీ.



సత్యమేవ జయతే- కరీంనగర్హుజురాబాద్లో భారీ చోరీ జరిగింది. ప్రతాపవాడకు చెందిన రాఘవరెడ్డి ఇంట్లోకి ఆదివారం రాత్రి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రాఘవరెడ్డి, అతని భార్యపై దాడి చేశారు. మెడపై కత్తులు పెట్టి బెదిరించి ఇంట్లో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు, రూ.8 లక్షల నగదును ఎత్తుకెళ్లారు.బాధితుల చరవాణిలను తీసుకెళ్లి బయటపడేశారు. విషయం తెలుసుకొని వచ్చిన రాఘవరెడ్డి కుటుంబీకులు వచ్చి గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ తిరుమల్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేలి ముద్రలు, నిపుణులు, డ్వాగ్ స్క్వాడ్ను రంగంలోకి దింపారు. కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు."రాత్రి మూడు గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. కత్తి మెడపై పెట్టి బెదిరించారు. టవల్తో నోరు, కాళ్లు కట్టేసి దాడి చేస్తూ డబ్బులు ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలన్నారు. ఇంట్లో 70 తులల బంగారం, రూ.8 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. వెంటనే మా కుమారులకు ఫోన్ చేశాను. 100 డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాను అని బాధితుడు తెలిపాడు.

## ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సత్యమేవ జయతే -సంగారెడ్డి కౌలంపేట్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి వారి 17వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కౌలంపేట్ గ్రామ పెద్దలు కార్యక్రమ నిర్వాహకులు గోశిక అనసూయ వెంకటేశం, గోషిక ఉజ్వల రాజశేఖర్ ,గోశిక లయ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ సందర్భంగా శ్రీవారి కల్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి... వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిర్వాహకులు ఎమ్మెల్యేను స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు...

లివెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ౧ ఎమ్మెల్యే

కార్యక్రమంలో మాజీ %జణజ% చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి, చిక్కుల మల్లేశం, డాక్టర్ శ్రీహరి, శంకర్ గౌడ్, జలంధర్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు , మహిళలు పాల్గొన్నారు..

# సంగారెడ్డి పట్టణంలో సంగీత విభావరి కార్యక్రమం



సత్యమేవ జయతే -సంగారెడ్డి మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయిస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు శివరాత్రి నాడు రాత్రి 9 గంటల నుండి రాత్రి అంతా ఉంటుందని తెలిపారు ఈ సంగీత విభావరి కార్యక్రమంలో పాల్గొనడానికి గాయకులు ఎస్ పి శైలేజా, మనో, వందేమాతరం శ్రీనివాస్, కల్పన, సరేగమపా విజేత అభిగ్య, శివ కుమార్ యాదమ్మ రాజు జబర్దస్త్ టీం తదితరులు పాల్గొంటారు ఈ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి గారు వారితో పాటు కాంగ్రెస్ నాయకులు తోపాజి అనంత కిషన్,కూన సంతోష్,కిరణ్ గౌడ్, మహేష్ సుధాకర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపరానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది. 'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది. తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను. అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను. అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను. ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు. నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు. కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు. ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు. "తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు. ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నాల్రామలింగంను కిష్ణదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్వోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుదు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను. ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్మూ ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!

"ఇప్పుడు వరి కోతలయితున్నయ్! అయినాక జీతగాళ్లకు జీతాలిచ్చి, కొన్ని ఒడ్లు బియ్యం పట్టిచ్చి, కడుమవి అమ్మినాక పైసలొస్తె అట్లనే పోదువు తియ్యి!" అన్నడు. మధ్యలో పీల్వయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.



ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది. అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది. వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మి టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.